

నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
మంగళవారం
13-8-2024
పేజీలు 4
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

ఎమ్మెల్సీ స్థానానికి రెండు నామినేషన్లు

మూడు సెట్లు సమర్పించిన బొత్స సత్యనారాయణ, ఒక సెట్ అందజేసిన ఇండిపెండెంట్

విశాఖపట్టణం, ఆగస్టు 12, మేజర్ న్యూస్

స్థానిక సంస్థల కోటాలో ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానానికి ఆరో రోజు రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. సోమవారం మధ్యాహ్నం 1.45 గంటలకు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కలెక్టరేట్ కు చేరుకొని ఆర్వో కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ కు మూడు సెట్లు నామినేషన్ పత్రాలు సమర్పించారు. బొత్స వెంట ఆయన సతీమణి ఝాన్సీ, అరకు ఎంపీ తనూజ రాణి, మాజీ మంత్రి బూడి ముత్యాల నాయుడు, విశాఖ నగర మేయర్ హరివెంకట కుమారి ఉన్నారు. నామినేషన్ దాఖలు చేసిన వెంటనే సంప్రదాయం ప్రకారం బొత్స సత్యనారాయణ ప్రమాణం చేశారు. అదే విధంగా షేక్ షఫీ ఉల్లా స్వతంత్ర అభ్యర్థిగా సోమవారం మధ్యాహ్నం 1.00 గంటకు తన మద్దతుదారులతో కలిసి వచ్చి ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. ఒక సెట్ పత్రాలను ఆర్వోకి అందజేశారు.

మద్యం ప్రియులకు గుడ్ న్యూస్

-త్వరలోనే కొత్త పాలసీ
-పాత బ్రాండ్లు పునరుద్ధరణ
-ధరలు భారీగా తగ్గే అవకాశం

(ఎం.ఎస్.ఎన్ రాజు)

విజయనగరం బ్యూరో, ఆగస్టు 12, మేజర్ న్యూస్

నూతన మద్యం విధానంపై ఎన్నికల ప్రచారం లో ఇచ్చిన హామీ అమలు దిశగా కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. జే బ్రాండ్లకు స్వస్తి పలికి పాత బ్రాండ్ల పునరుద్ధరణ కు విస్తృత కసరత్తు చేస్తోంది. వచ్చే అక్టోబర్ 1నాటికి,లేదా ఈలోపే కొత్త పాలసీని అమల్లోకి తీసుకురావాలని యోచిస్తోంది. వైసీపీ హయాంలో మద్యం విధానం ఎంత లోపభూయిష్టం గా ఉండేదో ప్రత్యేకంగా చెప్పు కోవాల్సిన పనిలేదు. విషపూరిత మైన బ్రాండ్లను తెరపైకి తెచ్చి మద్యం ప్రియుల ప్రాణాలతో చెలగాటమాడింది. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మద్యం మరణాలు సంభవించాయి. ఇవి ముమ్మా టికీ సర్కారు హత్యలేనని ప్రతిపక్షాలు, ప్రజాసం ఘాలు దుమ్మెత్తి పోసినా దున్నపోతుపై వాన చందంగా నాటి ప్రభుత్వం దులపరించేసింది. కాగా, కూటమి అధికారంలోకి వచ్చాక నూతన మద్యం పాలసీని అమల్లోకి మిగతా 2లో

లంకెలపాలెం ఇసుక డిపోను
తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

విశాఖపట్టణం, ఆగస్టు 12, మేజర్ న్యూస్

లంకెలపాలెం ఇసుక డిపోను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం అమల్లోకి తీసుకొచ్చిన నేపథ్యంలో డిపోలో ఇసుక నిల్వలు, విక్రయాలు, రవాణా స్థితిగతులను ఆయన పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ప్రక్రియను అత్యంత పారదర్శంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుత ఇసుక నిల్వలు, ఇప్పటి వరకు ఎంత విక్రయం జరిగింది అనే వివరాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో అక్కడ ఇసుక కోసం వచ్చిన పలువురితో కలెక్టర్ మాట్లాడారు. ఇసుక రవాణా, ధరలు, విక్రయ ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. అధికారులు, సిబ్బంది సహకారం గురించి ఆరా తీశారు. ఆయన వెంట స్థానిక రెవెన్యూ అధికారులు, మైన్స్ విభాగం అధికారులు, సిబ్బంది ఉన్నారు.

మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై
యువతకు అవగాహన తప్పనిసరి

మాదకద్రవ్యాల నియంత్రణే లక్ష్యంగా కృషి చేద్దాం -జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, ఆగస్టు 12, మేజర్ న్యూస్

మాధక ద్రవ్యాల దుష్ప్ర భావాలపై యువతకు అవగాహన తప్పనిసరి, యువతపై మాదకద్రవ్యాల ప్రభావం పడకుండా వాటి నియంత్రణే లక్ష్యంగా కృషి చేయాలని అని జిల్లా కల ెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ పురషుల డిగ్రీ కళాశాలలో 'నాష' ముక్త్ భారత్ అభి యాన్' కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాలకు వ్యతిరే కంగా సామూహిక ప్రతిజ్ఞ, మొక్కలు నాటడం, అవగాహన కార్యక్రమాలను మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో చేపట్టారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిని ప్రగతిని ముందుకు తీసుకెళ్ల వలసింది విద్యార్థిని విద్యార్థులన్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాలు వాడకం వలన జీవితం నాశనమవుతుందని, సమాజంలో గుర్తింపు కోల్పో తారన్నారు. యాక్టులు పేరు నమోదైతే సొసైటీలో ఉనికి కోల్పోతారన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వలన సామా జిక, మానసిక, శారీరక అనారోగ్యాలు తలెత్తుతాయని, అందుకే దేశభవిష్యత్తును కుంగదీసే మాదకద్రవ్యాలను పక డ్బందీగా అరికడదామన్నారు. యువతను చెడు మార్గం వైపు నడిపించే మాదకద్రవ్యాల అమ్మకాలు చేస్తున్న వారి సమా చారం తెలియజేయాలని, వాటిని అరికట్టేందుకు ప్రతి ఒక్క రూ తమ వంతు బాధ్యత నిర్వహించాలన్నారు. ప్రతీ కళాశా లలో మానసిక వైద్యులు తప్పక అవసరం అన్నారు. కార్యక్ర మంలో కళాశాలల విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి, మాధక ద్రవ్యాల నివారణ. దుష్ప్ర భావాలపై అవగాహన కల్పించే నినాదలు చేశారు, అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ ఆహమ్మద్ ఖాన్ మాటా ్లడుతూ మాధక ద్రవ్యాల నివారణ అందరి బాధ్యత, ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని ఎందుకు అందరూ సహక రించాలన్నారు. శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ కార్యక్రమంలో మిగతా 2లో

ఆగస్టు 15 నుంచి
రెవెన్యూ సదస్సులు

-45 రోజులపాటు నిర్వహణ
-16న స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ సిసోడియా రాక
-గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగు పర్చాలి
-అక్టోబరు 2 నాటికి అన్ని ఎస్‌డబ్ల్యూపిసిలు పనిచేయాలి
-జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విజయనగరం బ్యూరో, ఆగస్టు 12, మేజర్ న్యూస్

భూ సంబంధిత సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించే లక్ష్యంతో ఆగస్టు 15 నుంచి రెవె న్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.బిఆర్ అంబేద్కర్ చెప్పారు. ప్రభుత్వం గొప్ప ఆశయంతో, ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న ఈ సదస్సులను విజయవంతం చేయా లని ఆయన పిలుపునిచ్చారు. జిల్లాలోని తాశి ల్దార్లు, ఎంపిడిఓలు, ఇతర సిబ్బందితో కలెక్టరే ట్లోని తన ఛాంబర్ నుంచి సోమవారం జిల్లా కలెక్టర్ అంబేద్కర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. రెవెన్యూ సదస్సులను నిర్వహించాల్సిన తీరును, తీసుకోవాల్సిన జాగ్రత్తలను కలెక్టర్ వివరించారు. ఆగస్టు 15న విజయనగరంలో మంత్రి చేతులమీదుగా రెవెన్యూ సదస్సులు లాంఛనంగా ప్రారంభం అవుతాయని, మొత్తం 45 రోజులపాటు వీటిని నిర్వహిస్తామని తెలిపారు. ఆగస్టు 16 నుంచి జిల్లా అంతటా పూర్తిస్థాయిలో అన్ని మండలాల్లో సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతీరోజు ఏదో ఒక గ్రామంలోని రెవెన్యూ సదస్సుకు తాను హాజరు అవుతానని వెల్లడించారు. ప్రతిరోజు ఉదయం 9 గంటలకే సదస్సు ప్రారంభం కావాలని స్పష్టం చేశారు. 5వేల జనాభా కంటే ఎక్కువ ఉన్న గ్రామాల్లో ఉదయం 9 నుంచి సాయం త్రం 5 గంటలు వరకు సదస్సులు నిర్వహిం చాలని చెప్పారు. ఈ సదస్సుల్లో ఎంఎల్ఏలు, ఇతర ప్రజాప్రతినిధులు కూడా పాల్గొంటారని వెల్లడించారు. ముందుగానే ప్రతీ మండలం నుంచి షెడ్యూల్‌ను రూపొందించి ఎంఎల్ఏకు కూడా అందజేయాలని సూచించారు. సదస్సు లకు విస్తృత ప్రచారం నిర్వహించాలని, నిర్వహణకు రెండు రోజుల ముందు గానే ఆ గ్రామంలో తప్పనిసరిగా టాంటాం వేయాలని, మీడియా ద్వారా ప్రచారం కల్పించాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సులకు రెవెన్యూ అధికారులతోపాటు, సర్వేయర్, దేవాదాయ, అటవీ వక్ఫ్‌బోర్డు, రిజిస్ట్రేషన్ శాఖల ప్రతి నిధులు కూడా హాజరు కావాలని కలెక్టర్ ఆదే శించారు. గ్రామ పటాన్ని కూడా ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. వెళ్లేటప్పుడు ఆ గ్రామానికి సంబంధించిన ఎఫ్ఎంబి, ఆర్ఓ ఆర్, 1-బి, అడంగల్, ప్రభుత్వ భూముల వివ రాలు తదితర అన్ని రకాల రికార్డుల ను తమతోపాటు తప్పనిసరిగా తీసుకువెళ్లాలని సూచించారు. ఈ సదస్సుల్లో మ్యుటేషన్లు, ఎల్‌పిసి కార్డులు, భూమి వివాదాలు, 22-ఏ, ల్యాండ్ గ్రాబింగ్‌తో పాటు ఇతర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించాలని చెప్పారు. ప్రతీ దానికీ ఒక రిజిష్టర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. వచ్చిన ప్రతీ అర్జీకి ఒక రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని చెప్పారు. సదస్సు ముగిసిన తరువాత, సాయంత్రం 7 గంటలు లోపు పిజిఆర్ఎస్‌లో మిగతా 2లో

పారిశుధ్ధ్యాన్ని మెరుగుపరచండి

జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్

విశాఖపట్టణం, ఆగస్టు 12, మేజర్ న్యూస్

జివిఎంసి 8వ జోన్‌లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని జీవీఎంసీ కమిష నర్ పి.సంపత్ కుమార్ జోనల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జోన్ 8లో బుచ్చి రాజుపాలెం, బాజీ జంక్షన్ తదితర ప్రాంతాల్లో అధికారులతో కలిసి పర్యటించారు.ఈ పర్యటనలో కమిషనర్ పలు ప్రాంతాలలో పారిశుధ్య పనులను గమనిస్తూ, నిత్యం వీధులను, కాలనీలను శుభ్రం చేసేటప్పుడు వచ్చే వ్యర్థాలను తరలించేందుకు వాహనాలను సమయానుకూలంగా వెంటనే ఏర్పాటు చేసుకొని తరలించాలని, తద్వారా డస్ట్ బిన్ ఫ్రీ వార్డులుగా నగరాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు చేపట్టాలని, జోన్-8 పారిశుద్ధ్య పనులను మరింత మెరుగుపరుచుటకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రధాన కాలువలో వ్యర్థాలను తొలగిస్తున్న పారిశు ద్ధ్య కార్మికునితో మాట్లాడుతూ రోజూ ఎన్ని గంటలు, ఏ ఏ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నావని ఆరా తీస్తూ, ఆరోగ్య పరిరక్షణకు చేతికి గ్లౌజులు వేసుకొని పారిశుధ్య పనులు చేపట్టాలని సూచిస్తూ.. అన్ని పారిశుధ్య విధులను అందరు పారిశుద్ధ కార్మికులకు కల్పించకుండా కేవలం ప్రధానకాలువలను పరిశుభ్రపరుచుటకు పారి శుద్ధ్య కార్మికులకు ప్రత్యేకించి విధులు కేటా యించాలని తద్వారా నిత్యం కాలువలు వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంటాయని, అలాగే కాలువలలో నివాసితులు వ్యర్థాలు వేయకుండా వారికి అవగాహన చేపట్టే కార్యక్రమాలు నిర్వహించాలని జోనల్ కమిషనర్ హేమావతిని కమిషనర్ ఆదేశించారు. అనంతరం ఫుట్ పాత్ పై ఆక్రమిత వ్యాపారాలను గమనించి వెంటనే తొలగించాలని, పాదచారుల కోసం ఫుట్ పాత్ లను అందుబాటులో ఉంచాలని, సీజనల్ వ్యాధులైన డెంగ్యు, మలేరియా, అతిసార వ్యాధులు ప్రబలకుండా, దోమలు వృద్ధి చెందకుండా యాంటీ లార్వెల్ ఆపరేషన్స్, నిర్మూలన చర్యలు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిత్యం నివాసిత ప్రాంతాల్లో చేపట్టాలని జోనల్ కమిషనర్ కు ఆదేశించారు. బాజీ జంక్షన్ నివాసిత ప్రాంతంలో ప్రధాన రోడ్డు దగ్గర మరమ్మతు మిగతా 2లో

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

-హెల్మెట్ వాడకంపై విస్తృత అవగాహన
-ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదన
-జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్
-43 బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు
-జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్

విజయనగరం, ఆగస్టు 12, మేజర్ న్యూస్

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. రహదారి భద్రతా కమిటీ సమావేశం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జరిగింది. సమావేశానికి సంబంధించిన అజెండా అంశాలను డిప్యుటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ మణికుమార్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలు, కారణాలు, నివారణా చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న 43 బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించడం జరిగింద న్నారు. జంక్షన్లు, ముఖ్యంగా జాతీయ రహదారితో, స్థానిక రహదారులు కలిసే ప్రదేశాల్లో ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఇలాంటి చోట్ల ప్రమాద నివారణా చర్యలను తీసుకోవాల్సి ఉందన్నారు. అలాగే జాతీయ రహదా రుల జంక్షన్ల వద్ద లైటింగ్ పెంచాల్సిన అవసరం ఉందని చెప్పారు. కలెక్టర్ అంబే ద్కర్ మాట్లాడుతూ, హెల్మెట్ వాడకంపై, పోలీసు, రవాణాశాఖలు సంయుక్తంగా అవగాహనా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులంతా విధిగా హెల్మెట్ ధరించేలా వారిని మిగతా 2లో

ఎన్నో ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపించాం

- ప్రజా వినతుల పరిష్కార కార్యక్రమంపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- కలెక్టర్ కార్యాలయంలో వినతులు స్వీకరించిన మంత్రి

విజయనగరం, ఆగస్టు 12, మేజర్ న్యూస్

రాజకీయ యంత్రాంగం, ప్రభుత్వ అధికార యం త్రాంగం కలసి ప్రజా వినతుల కార్యక్రమాన్ని నిర్వ హించడం ద్వారా మంచి ఫలితాలు సాధించామని రాష్ట్ర చిన్న,మధ్యతరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్.ఆర్. ఐ. వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు. ఈరోజు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిం చిన ప్రజా వినతుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ఎన్నో వినతులకు తక్షణ పరిష్కారం చూపించ గలిగామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్.ఆర్.ఐ. వ్యవహారాల మంత్రి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వ హించిన ప్రజా వినతుల కార్యక్రమంలో ఎం.పి. కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్, జె.సి. కె.కార్తీక్‌లతో కలసి పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి మంత్రి తమ జిల్లాలో నెలలో రెండు సార్లు ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొనాలన్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నేడు కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్‌లో పాల్గొన్నట్టు చెప్పారు. ప్రజల సమస్యలకు జిల్లాస్థాయిలోనే పరిష్కారం చూపేందుకు ఇది మంచి వేదిక అవుతుం దన్నారు. భూసమస్యలపై అధికంగా వినతులు అందా యని మంత్రి చెప్పారు. ఆసుపత్రులకు సంబం ధించిన సమస్యలు, ఇతర చిన్నచిన్న సమస్యలపై అక్కడికక్కడే ఆయా సమస్యల పరిష్కారంపై అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని మంత్రి చెప్పారు. ఇక్కడ ఏ తరహా ఉపాధి అవకాశాలు కల్పించవచ్చనే అంశంపై అధ్యయనం చేస్తున్నామని పేర్కొన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయాలని మిగతా 2లో

మద్యం ప్రియులకు ..

(మొదటి పేజీ తరువాయి)

తెస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఇటీవల పలుమార్లు అధికారులతో సమీక్షించారు. అక్టోబర్ 1న కొత్త పాలసీని ప్రవేశపెడతామని మంత్రి కొల్లు రవీంద్ర ప్రకటించారు. కాగా, సోమవారం మరోదపా దీనిపై చర్చించారు. తాజా సమాచారం ప్రకారం.. త్వరలోనే ఈ విధానాన్ని ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. జే బ్రాండ్లకు పాతరేసి నాణ్యమైన మద్యాన్ని విక్రయించేందుకు స్పష్టమైన నిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా, ధరలను అందుబాటులో ఉండేలా చూడాలని నిర్ణయించారు. గత ప్రభుత్వం మద్యం ధరలను కనిష్టంగా 200 రూపాయలుగా రేట్ ఫిక్స్ చేసింది. నాసిరకం మద్యం, పైగా ధర రెట్టింపుతో మద్యం ప్రియులు నలిగిపోయారు. గత్యంతరం లేని స్థితిలో సర్కారు చెప్పినంత రేటు చెల్లించి విషతుల్యమైన మద్యాన్ని కొనుగోలు చేయక తప్పలేదు. ఇలాఉండగా, జగన్ హయాంలోని బ్రాండ్లకు స్వస్తి పలికి పాత బ్రాండ్లను ప్రవేశపెట్టాలని కూటమి సర్కారు నిర్ణయించింది. అంతేకాకుండా, ధరను 50 నుంచి 70 శాతం వరకు తగ్గించాలని భావిస్తోంది. క్వార్టర్ మద్యం ధర గరిష్టంగా 130 నుంచి150కి మించకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సంబందిత మంత్రి, అధికారులకు సూచనప్రాయంగా తెలిపినట్టు తెలుస్తోంది. అదే సమయంలో, మద్యం షాపుల్లో డిజిటల్ చెల్లింపులు కూడా జరిగేలా చూడాలని సూచించారు. కాగా, నూతన మద్యం పాలసీపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుత సర్కారీ వైన్ షాపులను ఎత్తేసే అవకాశం ఉందని అంటున్నారు. గతంలో మాదిరిగా టెండర్ విధానం ద్వారా వైన్ షాపులు, బార్లు కేటాయింపు జరుగుతుందని భావిస్తున్నారు. ఏదేమైనప్పటికీ, నూతన మద్యం పాలసీ తో సగటు మద్యం ప్రియులకు మేలు జరుగుతుందని భావిస్తున్నారు.

ఆగస్టు 15 నుంచి..

(మొదటి పేజీ తరువాయి)

వచ్చిన అర్జీలను ఏరోజుకారోజు తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. దీనికోసం సచివాలయ సిబ్బందిని సైతం వినియోగించాలని సూచించారు. జిల్లాలో రెవెన్యూ సదస్సులను పరిశీలించడానికి స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్‌పి సిసోడియా ఈ నెల 16న రానున్నారని, ఆయన రోజంతా ఇక్కడే ఉండి మండలాల్లో పర్యటిస్తారని తెలిపారు. ఎంపిడిఓలు పారిశుద్ధ్యంపై మరింత దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. వీరు కూడా తరచూ క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. పంచాయితీ కార్యదర్శులను, ఈఓపిఆర్‌డిలను అప్రమత్తం చేసి, పారిశుధ్య పనులను ముమ్మరం చేయాలని చెప్పారు. అవసరమైన సామగ్రిని పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా అక్టోబరు 02 నాటికి జిల్లాలోని అన్ని చెత్తనుండి సంపద సృష్టి కేంద్రాలూ(ఎస్‌డబ్ల్యూపిసి) శతశాతం పనిచేయించాలని ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న 601 కేంద్రాలకు, 211 మాత్రమే పనిచేస్తున్నాయని, మిగిలిన 390 కేంద్రాలూ పనిచేయించేందుకు ఇప్పటినుంచే చర్యలు ప్రారంభించాలని చెప్పారు. ఆగస్టు 31 నాటికి 130 ఎస్‌డబ్ల్యూపిసి కేంద్రాలు, సెప్టెంబరు 15 నాటికి మరో 130 కేంద్రాలు, సెప్టెంబరు 30 నాటికి మిగిలిన అన్ని కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్‌ఓ ఎస్‌డి అనిత, సిపిఓ పి.బాలాజీ, జెడ్‌పి సిఇఓ శ్రీధర్‌రాజా పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై ..

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కార్యక్రమం నిర్వహణ ముఖ్య ఉద్దేశం స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు పూర్తయిందని, ఈ సందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగురువేయాలని, వర్షం స్వాతంత్ర సమరయోధుల పోరాటం వివరాలు వివరించారు. స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తి మనమందరం కొనసాగించాలన్నారు. ఈరోజు నిర్వహించిన ప్రతిజ్ఞకు అందరూ కట్టుబడి ఉండాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణానికి అందరూ సహకరించాలని అందులో విద్యార్థిని విద్యార్థుల పాత్ర కీలకమన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శాంతిశ్రీ మాట్లాడుతూ "నాష ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమాన్ని కేంద్ర సోషల్ జస్టిస్ ఎంపవర్మెంట్ శాఖ, భారత ప్రభుత్వం వారు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో కూడా అన్ని పాఠశాలలు, కళాశాలలు, మెడికల్ కాలేజీలు, ఇంజనీరింగ్ కళాశాలలు, వ్యవసాయ కళాశాలలలో సామూహిక ప్రతిజ్ఞ చేసి, మొక్కలు నాటే కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంలో భాగంగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, శాసన సభ్యులు ముందుగా సంతకాలు చేయగా, అధికారులు, వివిధ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు సంతకాల కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐఓ దుర్గాప్రసాద్, డివిఇఓ తవిట నాయుడు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వి.ఎస్ సత్యనారాయణ, ఎన్సిసి క్యాప్టెన్ డా, వై పోలి నాయుడు, డి ఎఫ్ ఓ ప్రతినిధి నాగేంద్ర రావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా ఆర్ శ్రీనివాస్ పాత్రు, ఆర్. వెంకట్రావు, నారాయణ, శ్రీ చైతన్య, తిరుమల,ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపకులు, ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్ క్యాండిట్స్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యాన్ని మెరుగుపరచండి

(మొదటి పేజీ తరువాయి)

గురైన కాలువను సరిచేసి పునరుద్ధరించాలని, సమీపంలోనున్న అన్నా క్యాంటీన్‌ను పరిశీలించి త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని పర్యవేక్షక ఇంజినీరు రామమోహనరావు కు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ వైద్యాధికారి డాక్టర్ కృష్ణం రాజు, ఏపీడి శ్రీరామ్, టిపిఓ తేజేశ్వరరావు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

చైతన్య పరచాలని కోరారు. 43 బ్లాక్ స్పాట్స్ ను పోలీసు, రవాణా, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి అధికారులు సంయుక్తంగా తనిఖీ చేసి, అక్కడ ఏవిధమైన చర్యలను తీసుకోవాల్సి ఉంటుందో వారం రోజుల్లో తమకు నివేదిక అందజేయాలని ఆదేశించారు. నివేదిక అందిన నాలుగు వారాల్లో అన్నిచోట్లా ప్రమాద నివారణా చర్యలను తీసుకుంటామని చెప్పారు. వైద్యారోగ్యశాఖ, జాతీయ రహదారుల అధికారులు చర్చించి, జిల్లాలో ట్రామా కేర్ సెంటర్ ను ఎక్కడ ఏర్పాటు చేయాలో నిర్ణయించి, ఈ మేరకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాలని ఆదేశించారు. విద్యాసంస్థలు, ఆసుపత్రులు, ప్రార్థనా స్థలాల వద్ద ప్రమాదాలను నివారించేందుకు స్పీడ్ బ్రేకర్లు, సైన్ బోర్డుల ఏర్పాటు తదితర చర్యలను తీసుకోవాలని సూచించారు. అయినాడ జంక్షన్‌వద్ద రోడ్ల వెడల్పు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆర్ అండ్ బి, జాతీయ రహదారులు, పంచాయితీ, మున్సిపాల్టీలు తమ రోడ్లపై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాలను గుర్తించి, జాబితాను అందజేయాలని ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖలు పరస్పరం సమన్వయంతో వ్యవహరించి, జిల్లాలో రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నివారించేందుకు తగిన ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిటిసి మణికుమార్, జెడ్‌పి సిఇఓ శ్రీధర్‌రాజా, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఎస్.భాస్కర్రావు, ఆర్ అండ్‌బి ఎస్ఇ రత్నకుమార్, డిఎస్‌పి ఆర్.గోవిందరావు, జిల్లా రహదారి భద్రతా కమిటీ సభ్యులు మజ్జి అప్పారావు, వివిధ శాఖల అధికారులు, ప్రతినిధులు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు, సహాయ ఇన్‌స్పెక్టర్లు, సిఐలు తదితరులు పాల్గొన్నారు. రహదారి భద్రత పై రూపొందించిన కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు.

ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను ఎగురవేయాలి

హర్ ఘర్ తిరంగాలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం, ఆగస్టు 12 :(మేజర్ న్యూస్):

దేశవ్యాప్తంగా ఆగష్టు 9 నుంచి 15వ తేదీ వరకు చేపట్టిన హర్ ఘర్ తిరంగా ఉద్యమంలో ప్రతి పౌరుడు జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ జెండా, దేశం పట్ల తన దేశభక్తిని వెల్లడించాలని రాష్ట్ర చిన్న,మధ్యతరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్.ఆర్.ఐ. వ్యవహారాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో యువజన సర్వీసులు, క్రీడా మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద జాతీయ జెండాను చేతబూని ఉద్యమంలో పాల్గొన్నారు. యీ సందర్భంగా మాట్లాడుతూ ఇటువంటి ఉద్యమంలో పాల్గొనడం దేశ పౌరునిగా ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, డి.ఆర్.ఓ. ఎస్.డి.అనిత, డి.ఎస్.డి.ఓ. వెంకటేశ్వరరావు, టూరిజం అధికారి లక్ష్మీనారాయణ, మెప్మా పి.డి. సుధాకర్ పలువురు జిల్లా అధికారులు కూడా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు.

బోత్సా సత్యనారాయణకు అభినందనలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం మేజర్ న్యూస్: ఆగస్టు 12:

ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నేడు బొత్స సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా పాతపట్నం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రెడ్డి శాంతి తన సోదరుడు ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ తో పాటు విశాఖపట్నం లో బొత్స సత్యనారాయణ ని మర్యాద పూర్వకంగా కలిసి

పుష్ప గుచ్చం అందజేసి అభినందనలు తెలియజేశారు.

గ్రామపంచాయతీలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

రామభద్రపురం మేజర్ న్యూస్

గ్రామ పంచాయతీలను ఆదర్శ పంచాయతీలుగా తీర్చిదిద్దడంలో సర్పంచ్ల ముఖ్య భూమికి పోషించాలని ఎంపీడీవో చుక్క ఈశ్వరమ్మ తెలిపారు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మూడు రోజులు సర్పంచుల శిక్షణ తరగతులను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్యం వీధిలైట్లు తదితర మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని సూచించారు సర్పంచులు తమ హక్కులతో పాటు బాధ్యతలు కూడా సరైన రీతిలో పోషించాలని అన్నారు ప్రతి సంవత్సరం గ్రామపంచాయతీ వార్షిక సమావేశాలు నిర్వహించడం ఇళ్ల పన్నులు స్కూల్లో కూడా భాగస్వాములు కావాలని కోరారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామపంచాయతీలకు విడుదల చేస్తున్న గ్రాంట్లను సక్రమంగా వినియోగించుకోవాలన్నారు గ్రామపంచాయతీలు అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు ఈ శిక్షణలో వివిధ అంశాలపై ఇస్తున్న సమాచారాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ఈవోపీ ఆర్ డి వెంకటరమణ ఎ%శీ% వో టీలు బంగారు రాజు ప్రార్థన సారధి సర్పంచులకు వివిధ అంశాలపై వివరించారు అలాగే ఆరోగ్యం పై హెల్త్ సూపర్వైజర్ నడిమింటి వాసుదేవరావు సూచనలు సలహాలు అందించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచులు గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు

స్కిల్ ద్వారా యాచకులకు ప్రత్యామ్నాయ జీవనోపాధి

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

విశాఖపట్టణం, ఆగస్టు 12 మేజర్ న్యూస్

సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న "సపోర్టు ఫర్ మార్జినలైజ్డ్ ఇండివిజువల్స్ ఫర్ లైవ్లీహుడ్ అండ్ ఎంటర్‌ప్రైజ్ పథకం ద్వారా అట్టడుగు వర్గాల వారైన యాచకులకు మద్దతు తెలపాలని, ప్రత్యామ్నాయ జీవనోపాధి చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. యాచక వృత్తిలో నిమగ్నమైన వ్యక్తుల సమగ్ర పునరావాసం కోసం అధికారులు కృషి చేయాలని సూచించారు. భిక్షాటనను నివారించడం అలాంటి వారిని గౌరవంగా, ఆత్మవిశ్వాసంతో ప్రవంతి సమాజంలోకి తిరిగి చేర్చడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. సోమవారం సాయంత్రం వివిధ విభాగాల అధికారులతో తన ఛాంబర్లో కలెక్టర్ సమావేశమయ్యారు. స్కిల్ పథకం తాలూకు ప్రయోజనాలు, తద్వారా చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. నగర పరిధిలోని యాచకులను గుర్తించాలని, వారిని పునరావస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. వారిని ఆయా ప్రాంతాల్లోని సచివాలయాలకు అనుసంధానం

చేయాలని సూచించారు. వారిలో మానసిక స్థైర్యాన్ని నింపి మార్పు తీసుకురావాలని, వారి స్వగ్రామాలకు పంపించాలని చెప్పారు. జిల్లాలో గుర్తింపు పొందిన స్వచ్ఛంద సంస్థ ద్వారా యాచకులకు మరిన్ని సేవలందించాలని సూచించారు. సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రామారావు, సీపీవో శ్రీనివాసరావు, డిజేబుల్డ్ ఏడీ మాధవి, యూసీడీ పీడీ ఫణిరాం, డీఎం.హెచ్వో జగదీశ్వరరావు, డీపీవో శ్రీనివాసరావు, ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లైబ్రేరియన్స్ డే గ్రంథ పాలకుల దినోత్సవ వేడుకలు

మర్రిపాలెం, మేజర్ న్యూస్:

విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో సోమవారం రంగనాథన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఘనంగా లైబ్రేరియన్స్ డే వేడుకలను కళాశాలలో గ్రంథపాలకులుగా విధులు నిర్వహిస్తున్న కారుమూరి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ.వీ ప్రదీప్ వర్మ, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ పి. ప్రసాద్ మరియు డాక్టర్ డి. శాంతారావు, ఏ.ఓ సుబ్బరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జీ.వి ప్రదీప్ వర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని, తద్వారా ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలని సూచించారు. రంగనాథన్ జన్మదినం జ్ఞాపకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు లైబ్రేరియన్ లను అభినందించారు. లైబ్రరీ పని విధానంలో నూతన పోకడలతో ఆధునిక పద్ధతిలో, డిజిటలైజేషన్ విధానమును పూర్తిగా అవలంబించాలని సూచించారు. రంగనాథన్ వారి గుర్తుగా అధ్యాపకులకు పుస్తకాలను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, ఉపాధ్యాయులు, లైబ్రరీ సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

14న జెండా ఉంచా రహే హమారా

25వేల చదరపు అడుగుల త్రివర్ణ పతాక ప్రదర్శన -విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాల ఎదురు జీవీఎంసీ సెంట్రల్ పార్క్ వేదిక

డాబా గార్డెన్స్, మేజర్ న్యూస్:

77వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రజలలో దేశభక్తి, ఐక్యత పెంపొందించే విధంగా ఈనెల 14న నిర్వహిస్తున్న"జెండా ఉంచా రహే హమారా" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్టూడెంట్స్ యునైటెడ్ నెట్‌వర్క్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు రాజేటి బసవ కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. విశాఖ డాబా గార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవానికి ముందుగా ఈ నెల 14న ఎల్ఐసి సమీపంలో ఉన్న ప్రభుత్వ మహిళా కళాశాల ఎదురుగా ఉన్న జీవీఎంసీ సెంట్రల్ పార్క్ వేదికగా 10 వేల మంది విద్యార్థులతో స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ చేపడుతున్న "జెండా ఉంధా రహీ హమారా" 25వేల చదరపు అడుగుల త్రివర్ణ పతాక ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి పురస్కరించుకుని ఆగస్టు 2న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల వేదికగా జెండా ఉంఛా రహే హమారా కార్యక్రమాన్ని ప్రారంభించామని ఈ నెల 31న పాడేరులో ముగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. వీజేఎఫ్ మాజీ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ, విద్యార్థులలో జాతీయ సమైక్యతను, దేశభక్తిని పెంపొందిస్తూ స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ చేపడుతున్న ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు యువత, విశాఖ పచ్చ కుజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకరి

రమణమూర్తి మాట్లాడుతూ, విశాఖ ఖ్యాతిని పెంపొందించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, జీవీఎంసీ సెంట్రల్ పార్క్ చుట్టూ విద్యార్థులతో త్రివర్ణ పతాక ర్యాలీ ఉంటుందని, ఈ కార్యక్రమంలో విశాఖ ప్రజలంతా పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ క్రియాశీలక కార్యవర్గ సభ్యులు గొల్ల ప్రదీప్ రాజు, కర్రి నరేష్, ఇషాక్ మొహమ్మద్, కొయ్య రామకృష్ణ, పివికె కుమార్, శివ దల్లె, తమ్మన విజయ్, శ్రీకాంత్, రామాయణం సంతోష్ తదితరులు పాల్గొన్నారు. మిగతా వివరాలకు డోర్ నెంబర్:1-07-11/2, ఉషా నీలకంఠం రెసిడెన్సీ. ప్లాట్ నెం. 157, 2వ అంతస్తు, సెక్టార్ %ఉ% సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ దగ్గర, ఎంవిపి కాలనీ, విశాఖపట్నం-530014. 8248760360 ఇ-మెయిల్ studentsuntednetwork@gmall.com చిరునామాలో సంప్రదించాలని కోరారు.

20 ఏ సిటీ బస్ పున: ప్రారంభానికి విజ్ఞప్తి : బీజేపీ ఎమ్మెల్యేకి వినతి

సీతమ్మధార-మేజర్‌న్యూస్:

నగరంలో 1983 నుండి వున్న 20 ఏ సిటీ బస్ హెచ్ బి.కాలనీ నుంచి ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ వరకు నడిచేది. గత కొన్ని ఎళ్లు గా నిలిచి పోయింది. ఏంతో డిమాండ్ ఉన్న బస్‌ను ఆపివేశారు. హేచ్ బి కాలనీ నుంచి ఓల్డ్ పోస్ట్ ఆఫీస్‌కు బస్ లేనుందు న ఆటోల మీద ఆధారప డీ ఎక్కువ మొత్తం చెల్లించాలి. వెంటనే పున ప్రారంబాంచాలి.

అందుకు ఆదేశాలు ఆర్టీసీ అధికారులకు ఇవ్వాలని సోమవారం ఉదయం హెచ్. బి.కాలనీ వాసి, సామాజిక కార్యకర్త నరవ ప్రకాశ రావు ఎం ఎల్ ఎ పి. విష్ణుకుమార్ రాజును సీతమ్మ ధారలో గల క్యాంప్ కార్యాలయంలో సోమవారం కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ, సంబంధిత ఆర్టీసీ అధికారులతో మాటలాడి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నరవ ప్రకాశ రావు విష్ణుకుమార్ రాజుకి కృతజ్ఞతలు తెలిపారు.

బాధితుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు : విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విజయనగరం క్రైమ్, ఆగస్టు 12(మేజర్ న్యూస్):

విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, సోమవారం నాడు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి, వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీగారు 42 ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల్లో చాలా వరకు భూవివాదాలకు సంబంధిచినవి అధికంగా ఉన్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. స్వీకరించిన ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 19, కుటుంబ కలహాలకు సంబంధించి ఒక ఫిర్యాదు, మోసాలకు పాల్పడినట్లుగా 8 ఫిర్యాదులు, ఇతర విషయాలకు సంబంధించినవి 14 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. అధికారులు ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవమైనట్లయితే చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ

చేపట్టి, 7దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదించాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్, విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, డిసిఆర్బి సిఐ జె.మురళి, ఎస్బీ సిఐలు కే.కే.వి.విజయనాథ్, ఈ.నర్సింహ మూర్తి, డిసిఆర్బి ఎస్ఐ గణేష్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నో ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపించాం

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయించారని, దానిని ముందుకు తీసుకువెళ్లేందుకు గల అవకాశాలు పరిశీలిస్తామన్నారు.

వికసిత జిల్లాగా రూపొందించడంలో అధికారుల సహకారమే ముఖ్యం

అంతకుముందు ప్రజా వినతుల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధికారులను ఉద్దేశించి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ వికసిత్ జిల్లాగా రూపొందించడంలో అధికారుల నుంచి పూర్తి సహాయ సహకారాలు అవసరమని మంత్రి పేర్కొన్నారు. జిల్లా అధికారులంతా సమర్థవంతంగా విధులు నిర్వర్తించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు పనులు నిర్వహించడంలో ఒక జట్టుగా పనిచేయాలన్నారు. ప్రజా వినతులను ప్రభుత్వ నిబంధనల మేరకు పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ అధికారులందరి పనితీరుపై పర్యవేక్షణ వుంటుందని చెప్పారు.

వినతుల పరిష్కార వేదికకు 287 వినతులు

కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా వినతుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వివిధ వ్యక్తిగత, సామాజిక సమస్యలపై 287 వినతులు అందాయి. రెవిన్యూ సమస్యలపై 182, డి.ఆర్.డి.ఏకు సంబంధించి 31, పంచాయతీరాజ్ శాఖకు 20, మునిసిపల్ శాఖకు 20, విద్యా శాఖ, తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థలకు 9 వంతున, గ్రామ వార్డు సచివాలయాల శాఖకు 6, ఆసుపత్రుల సమన్వయ అధికారికి 5, వైద్య ఆరోగ్యశాఖకు 3, హౌసింగ్ శాఖకు 2 వంతున వినతులు అందాయి. రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డి.ఆర్.ఓ. అనిత తదితరులు వినతులు స్వీకరించారు. పలు రెవిన్యూ సంబంధ సమస్యలపై వచ్చిన వినతుల పరిష్కారానికి సంబంధించి జిల్లా కలెక్టర్ డా.అంబేద్కర్ ఆయా రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్‌లతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడి ఆయా వినతులను పరిష్కరించిన అనంతరం రిపోర్టు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేసే తాత్కాలిక ఉద్యోగులు, కార్పొరేషన్ లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రికి వినతిపత్రాలు అందజేశారు.

దివ్యాంగునికి వెనువెంటనే వినికిడి పరికరం అందజేత

మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కు ఒక దివ్యాంగుడు వినతిపత్రం అందించగా వెంటనే జిల్లా కలెక్టర్ ఆయనకు వినికిడి పరికరాన్ని అందించాలని విభిన్నప్రతిభావంతుల శాఖ ఏ.డి.జగదీష్‌ను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు విభిన్న

దువ్వాడ ఇంటి వద్ద కొనసాగుతున్న హైడ్రామా

టెక్కలి, ఆగస్టు 12, మేజర్‌న్యూస్: వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఫ్యామిలీ డ్రామా కొనసాగుతోంది. ఎమ్మెల్సీ ఇంటి వద్ద తమకు న్యాయం చేయాలని అతని భార్య దువ్వాడ వాణి,కూతురు చేపట్టిన న్యాయపోరాటం నేడు 5వ రోజుకు చేరింది. నాలుగవ రోజు దువ్వడ క్యాంపు కార్యాలయం బయట ఆయన సతీమణి వాణి నిద్రించారు. ఇప్పటికైనా న్యాయం చేయకపోతే ఎన్ని రోజులైనా ఇలానే న్యాయపోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

ఘనంగా రంగనాథన్ జయంతి

బాడంగి, ఆగస్టు 12, మేజర్‌న్యూస్: బాడంగి మండల గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయ నిర్వాహకులు ఆర్ దుర్గాప్రసాద్ మరియు పింద్రంగివలస ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిబాబు ఆధ్వర్యంలో గ్రంథాలయపితామహుడు ఎస్ ఆర్ రంగనాథన్ జయంతిని ఘనంగా నిర్వహించారు ముందుగా ఆయన చిత్రపటమునకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఆయన సేవలను కొనియాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయ పితామహుడు ఎస్ ఆర్ రంగనాథన్ 1892వ సంవత్సరంలో జన్మించారని గ్రంథాలయాలు జ్ఞాన బాండాగారాలని ఆనాడే ఆయన గ్రహించి నేడు ప్రతి గ్రామం లో కూడా గ్రంథాలయాలు ఉండడానికి ఆయన ఆనాడు చేసిన కృషి అని వారు ఆయనను కొనియాడారు ఈ కార్యక్రమంలో వారితో పాటు విద్యార్థులు గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు

మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రతిజ్ఞ

పూసపాటిరేగ, ఆగస్టు 12, మేజర్‌న్యూస్: మాదకద్రవ్యాలను నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తామంటూ మండల పరిషత్ కార్యాలయం వద్ద మండలానికి చెందిన సర్పంచులు, అధికార సిబ్బందితో కలిసి సోమవారం ప్రతిజ్ఞ చేశారు. మండల పంచాయతీ విస్తరణ అధికారి డి శ్రీనివాస్ ఎంపీపీ మహంతి కళ్యాణి, ఎంపీడీవో రాధికాతో పాటు మండలానికి చెందిన సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాదకద్రవ్యాలను గ్రామాల్లో సరఫరా కాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు మాదకద్రవ్యాలను ఎవరు వినియోగించిన అటువంటి వారిపై చర్యలు తీసుకునేందుకు కట్టుబడి ఉంటామంటూ ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

రెవిన్యూ సదస్సులను విజయవంతం చేయాలి

పూసపాటిరేగ, ఆగస్టు 12, మేజర్‌న్యూస్: ప్రభుత్వం రెవిన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నదని సదస్సులను విజయవంతం చేయాల్సిన అవసరం సర్పంచులపై ఉందని తాసిల్దార్ గోవిందా అన్నారు. మండల పరిషత్ లో జరుగుతున్న సర్పంచుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న తాసిల్దార్ గోవింద మాట్లాడుతూ రెవిన్యూ గ్రామాల్లో భూముల పరిరక్షణపై రెవెన్యూ సదస్సులను నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న విషయాన్ని సర్పంచుల దృష్టికి తాసిల్దార్ తీసుకెళ్లారు.పారదర్శకంగా ఉన్న భూములకు ఎన్ని సక్రమంగా ఉంటే పాస్బుక్కులను జారీ చేయడం జరుగుతుందని, వివాదాల్లో ఉన్న భూములను ఈ సదస్సుల ద్వారా పరిష్కారం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భూముల క్రియావిక్రియలో ఆ కుటుంబాలకు చెందిన ఆడపిల్లలను కూడా పరిగణలోకి తీసుకొని వారు అంగీకరిస్తేనే క్రియావిక్రియలను చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సర్పంచులకు తాసిల్దారు దిశా నిర్దేశం చేశారు

భూ అక్రమణలను ఉపేక్షించేది లేదు

-అచ్చెన్నాయుడు

టెక్కలి, ఆగస్టు 12, మేజర్‌న్యూస్: రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం సాయంత్రం టెక్కలిలో రెవెన్యూ, హౌసింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. టెక్కలి లో గత ఐదేళ్లు వైసిపి హాయంలో జరిగిన భూ ఆక్రమణలను గుర్తించే సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆక్రమణదారులకు సహకరించిన అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. టెక్కలి లో జగనన్న కాలనీ ఆక్రమాలపై విచారణ చేయాలని మంత్రి సూచించారు. అధికారుల తీరుపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు.

జలుమూరులో ఊపందుకున్న వ్యవసాయ పనులు

జలుమూరు సూర్య, ఆగస్టు 12, మేజర్‌న్యూస్: జలుమూరు మండలంలో రైతులతో వరి పంటలో లైన్స్ షోయింగ్ పద్ధతిలో వరి నాట్లను వేయిస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. మండలంలోని అక్కురాడ తదితర గ్రామాలలో శ్రీ వరి సాగు విధానంలో కూడా వరి సాగు చేపట్టారన్నారు. లైన్ షోయింగ్ పద్ధతిలో వరి పంటను సాగు చేయడం వలన పంటకు గాలి వెలుతురు బాగా తగిలి పంటలో పురుగు చేరకుండా ఉంటుందని తెలియజేశారు.

ఐతమ్ లో గ్రంథాలయ పితాహుని జయంతి

టెక్కలి, ఆగస్టు 12, మేజర్‌న్యూస్: ఆదిత్య ఇన్సట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజనీర్ కళాశాలలో గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్. రంగనాథన్ జయంతి వేడుక సోమవారం జరిగింది. ఈ సందర్భంగా రంగనాథన్ చిత్రపటానికి కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి. వి నాగేశ్వరరావు పూల సమర్పించి నివాళులర్పించారు. గ్రంథాలయ ఆవశ్యకత, నిర్వహణ ప్రాధాన్యతలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొఫెసర్ వి. వి నాగేశ్వరరావుతో పాటు ప్రిన్సిపల్ డాక్టరు ఎ. స్. శ్రీనివాసరావు, గ్రంథాలయ కన్వీనర్ డాక్టర్ సి. జె. రావ్, గ్రంథాలయాధికారి డాక్టరు ఎ ఎం. వి.సుబ్బారావు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలి

అన్యాక్రాంతం అయిన భూములు పేదలకు తిరిగి ఇవ్వాలి

ఏపి వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

మక్కువ, ఆగష్టు 12, మేజర్‌న్యూస్: సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తూ మక్కువ తహశీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు మాట్లాడుతూ మక్కువ మండలంలోని వెంకటబైరిపురం, లోవరఖండి, తదితర గ్రామాలలోని పేదలు, గిరిజనులు కొండ పోరంబోకు భూమి, అటవీ భూమి గత 25 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నారని, కానీ ఇంత వరకు పట్టాలు ఇవ్వలేదని, అలాగే శంబర, ఎస్ పెద్దవలస తోపాటు గిరిజన ప్రాంతంలో అనేక గ్రామాల్లో పేదల భూములు అన్యాక్రాంతం అయ్యాయని వాటిని పేదలకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలన్నీ%శీ%టిపై ఆగస్టు 29 వ తేదీన కలెక్టర్ కార్యాలయము ఎదుట ధర్నా జరుగుతుందని, ధర్నాకు భూ సమస్యలు వున్నవారంతా రావాలని కోరారు. అనంతరం తహశీల్దార్ షేక్ ఇబ్రహీంకు మెమురాండాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయుకులు టి ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు పిట్టల సీతారాం, అల్లు ఆదినారాయణ పాల్గొన్నారు.

రైతాంగానికి సాగునీరు తక్షణమే విడుదల చేయాలి

ఆమదాలవలస, ఆగస్టు 12, మేజర్‌న్యూస్: నారాయణపురం ఆనకట్ట కుడి కాలువ ద్వారా తక్షణమే సాగునీరు విడుదల చేయాలని వైయస్సార్ సీపీ ప్రచార విభాగం జోనల్ ఇంచార్జ్ చింతాడ రవికుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో రైతులతో కలిసి ఫిర్యాదు చేశారు. ప్రతీ సంవత్సరం జులై నెలలో ఆయకట్టుకు అధికారులు సాగు నీరు విడుదల చేసేవారని, రైతులు జూలై నెలలోనే ఖరీఫ్ సాగుకు వరి నాట్లు వేయడం పూర్తి చేయడం జరిగేదని తెలియజేశారు. ఈ సంవత్సరం కాలువ మరమ్మత్తులు పేరుతో ఈరోజు వరకు సాగు నీరు విడుదల చేయకపోవడంతో రైతులు చాలాచోట్ల నాట్లు వేయలేదని తెలిపారు. కొంతమంది రైతులు వెదజల్లిన వరి నాట్లు ఎండిపోయే పరిస్థితి నెలకొందని సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆలస్యంగా నాట్లు వేయడం వలన ఖరీఫ్ పంటపై దిగుబడి తగ్గిపోయే ప్రమాదం వుందని చెప్పారు. కాలువ మరమ్మత్తు పనులు చేస్తున్న కాంట్రాక్టర్ కాలువలో గుర్రపు డెక్కను తొలగించి బయటకు వేయకుండా కాలువ ఒడ్డునే లోపలి భాగంలో పడివేయడంతో ఎటువంటి ఉపయోగం లేదని తెలిపారు. దీనివలన కాలువలో నీటిని విడిచి పెట్టిన తరువాత తొలగించిన గుర్రపు డెక్క వ్యర్థం మొత్తం కాలువలోనే ప్రవహించి, చిన్న కాలువలకు వెళ్లే మార్గంలో కల్వర్టులలో ఇరుక్కుపోయి నీటి ప్రవాహానికి అడ్డుపడే అవకాశం ఉందని తెలియజేశారు. ఈ సమస్యపై స్పందించిన కలెక్టర్ వెంటనే దీనిపై ఇరిగేషన్ ఇంజనీర్ అధికారులను పిలిపించి నాసిరకంగా పనులు జరుగుతున్న కారణంగా తక్షణమే నిధులు నిలుపుదల చేయాలని, అలాగే ఈ ఖరీఫ్ కు వెంటనే నీటిని విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పొందూరు మండల రైతులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ లకు ప్రత్యామ్నాం చూపించాలి : ఏఐటియుసి డిమాండ్

అశీల మెట్ట, మేజర్‌న్యూస్

ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాలు ఆదాయం కోల్పోయిన ఆటో డ్రైవర్ కు ప్రత్యామ్నాయని చూపించాలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి వామనమూర్తి డిమాండ్ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో నష్టపోయిన ఆటో డ్రైవర్లకు ప్రత్యామ్నాయ ఆదాయం చూపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం జీవీఎంసీ గాంధీ బొమ్మ దగ్గర ధర్నా జరిగినది. ఈ ధర్నా నుద్దేశించి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి వామనమూర్తి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం పై పునర ఆలోచించాలని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం వల్ల నష్టపోయిన ఆటో డ్రైవర్లకు ప్రత్యమ్నయ ఆర్థిక ఆదాయం చూపించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు అభివృద్ధి పేరుతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం టోల్ గేట్లు పెట్టాలన్న ప్రతిపాదనను వెంటనే విరమించాలని నిబంధనలకు విరుద్ధంగా ఉన్న విజయనగరం జిల్లా జొన్నాడ టోల్గేట్ విశాఖ జిల్లా అగనంపూడి టోల్గేట్లను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దశలవారు ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు అధికారులకు వస్తే జరిమానాలు పెంచే జీవో నెంబర్ 21 మరియు 31 రద్దు చేస్తామని డీజలు పెట్రోల్ ధరలను జిఎస్టి పరిధిలోకి తెచ్చి ఆటో డ్రైవర్లు ఆదుకుంటామని బ్యాడ్జీమున్న డ్రైవర్లకు 15000 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని హామీ ఇచ్చి మూడు నెలలు గడిచిన ఒక్కటి అమలు చేయలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ఆటో అండ్ మోటార్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల గోవింద మాట్లాడుతూ, పెరిగిన డీజీలు ఆటో విడి భాగాలు ధరలు తో పాటు ఓలా ఊబర్ రాపిడి వాహనాల వల్ల ఆదాయం కోల్పోయిన ఆటో డ్రైవర్లను ఆదుకోవలసిన ప్రభుత్వాలే ఆర్థిక బారాలు వేయడానికి కోరుకుంటున్నాయని మండిపడ్డారు. ఆటో డ్రైవర్ల ఆర్థిక పై భారాలు వేసే జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీవో పోలీస్ అధికారులు ఆటో డ్రైవర్ల మీద పెడుతున్న అక్రమ కేసులు వెంటనే ఆపాలని ఆటోల మీద ఉన్న పాత ఈ చలనాలు రద్దు చేయాలని ఆటో కు సిటీ పర్మినెంట్లు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.

లేని పక్షంలో ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ధర్నాలో ఎన్ మధు రెడ్డి గాజువాక ఆటో స్టాండ్ ప్రెసిడెంట్ చంటి అప్పలరాజు రావికృష్ణ అడ్డూరి శంకరు ఎస్ చెన్నారెడ్డి కొల్లి సన్యాసిరావు నూకరాజు ఎం అప్పలనాయుడు ఎల్ గోవిందు బంగారయ్య వై వెంకట్ ఎంఏ ఖాన్ అప్పలరాజు లక్ష్మణరావు అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి సర్పంచులు కృషి చేయాలి

పూసపాటిరేగ, ఆగస్టు 12, మేజర్‌న్యూస్: పంచాయతీల అభివృద్ధికి సర్పంచులే కీలకమని పంచాయతీల హక్కులను కాపాడుకుంటూ గ్రామాల మౌలిక సదుపాయాలకు సర్పంచులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీడీవో రాధిక అన్నారు. పంచాయతీల పాలనపై మూడు రోజుల శిక్షణ తరగతులపై ఎంపీపీ మహంతి కళ్యాణి లాంఛనంగా సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో రాధిక మాట్లాడుతూ పంచాయతీల నిధులతో పాటు విద్యుల నిర్వహణపై సర్పంచులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో సర్పంచులకు అభివృద్ధి చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రకాల గ్రాంట్లను సమకూర్చే చర్యలు చేపడుతున్న విషయాన్ని వివరించారు. సర్పంచులకు విశేషమైన అధికాలను వినియోగించు కుంటూ గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి వాటికి ప్రాధాన్యం ఇస్తూ పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం పంచాయతీల విధులు నిధులపై శిక్షణా తరగతులను నిర్వహించి సర్పంచులకు అవగాహన కల్పించారు.

ఆగస్టు 15 సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు

వంగర, ఆగస్టు 12, మేజర్‌న్యూస్: మండల కేంద్రం వంగర వివేక్ మాస్టర్ మైండ్స్ హైస్కూల్ లో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించారు.గత రెండు రోజులు నుండి సీనియర్ జూనియర్ విభాగాల్లో ఖో ఖో, క్రికెట్ ,కబాడీ వాలీబాల్, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారు.ఈ మేరకు ప్రిన్సిపాల్ బి. ఈశ్వర రావు తెలిపారు. ఆగష్టు 15 న స్వాతంత్ర దినోత్సవం నాడు పాఠశాల వద్ద జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన అనంతరం,ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు ప్రదానం చేస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యాజమాన్య సభ్యులు కనగల పారినాయుడు,ఎం.నేతాజీ, వివేక్ మాస్టర్ మైండ్స్ హై స్కూల్ ఉపాధ్యాయులు ఎస్.చక్రపాణ ,రెడ్డి ఈశ్వర రావు, కె.రమేష్ శంకర్ రావు, డి. దాలినాయుడు, శ్రీను వాస రావు,శివకృష్ణ, హరిబాబు, విశాలాక్షి, జ్యోతి, అరుణ అలివేణి,కె.పద్మ,ఉమ మహేశ్వరి, భారతి తదితరులు పాల్గొన్నారు.

పాలకొండ లో హ్యాపీ షాపీ ప్రారంభోత్సవం

పాలకొండ, ఆగష్టు 12, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన హ్యాపీ షాపీ ని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు పాలవలస విక్రాంత్ ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన పల్లా విజయనిర్మల చేశారు. ఈ ప్రారంభోత్స కార్యక్రమంలో కౌన్సిలర్స్ వెలమల మన్మధరావు, కిల్లారి మోహన్ రావు, కడగల వెంకటరమణ, బాబీ, దుప్పాడ పాపినాయుడు , తుమ్మగుంట శంకర్రావు, సి.ఎల్ నాయుడు , దూబ వెంకటరమణ , దుంపల చిన్ని ,తదితరులు పాల్గొన్నారు.

టైలరింగ్ తో స్వయం ఉపాధి

ఆమదాలవలస రూరల్, ఆగస్టు 12, మేజర్‌న్యూస్: ఉచిత టైలరింగ్,ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సత్య సాయి సేవా సంస్థలు జిల్లా అధ్యక్షులు సూర రామచంద్రరావు అన్నారు. మండలంలో అక్కులపేట గ్రామంలో గల సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణార్థులకు ఆదివారం సర్టిఫికేట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదల, క్రమశిక్షణతో ముందుకు వెళితే విజయం సాధించవచ్చునని తెలిపారు. మహిళలందరూ ఇలాంటి శిక్షణ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టైలరింగ్ నేర్చుకున్న వాళ్ళందరూ స్వయం ఉపాధి పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సేవాదళ్ కో ఆర్డినేటర్ అమ్మాయమ్మ, జోనల్ కన్వీనర్ జనార్దనరావు, కన్వీనర్ సూర్యారావు, జిల్లా జాయింట్ యూత్ కో ఆర్డినేటర్ సాయికృష్ణ, జోనల్ యూత్ కో ఆర్డినేటర్ పవన్, పోలినాయుడు,వెంకటరావు,పాల్గొన్నారు.

అవసరమైన సమయంలో త్రాగునీటిని విడిచిపెట్టాలి

టెక్కలి, ఆగష్టు 12, మేజర్‌న్యూస్: టెక్కలి మేజర్ పంచాయతీ త్రాగునీరు కొళాయిలు ప్రజలకు అవసరమైన సమయం ఉదయం 6 గంటలకి కాకుండా ప్రజలు బయట డ్యూటీలకు వెళ్లే 7:30 గం:ని.ల్లో విడిచి పెడుతున్నారు, దీనివలన దూర ప్రాంతం వివిధ పనులకు వెళ్లేవారికి, స్కూల్ పిల్లల క్యారేజ్ కట్టే వారికి, బస్సులపై వెళ్లే ఉద్యోగస్తులకు మరియు కూలి పనులకు దూర ప్రాంతం వెళ్లే వాళ్లకి చాలా ఇబ్బందిగా ఉంది. 8 గంటల వరకు త్రాగు నీరు కొళాయి దగ్గరే ప్రజలు ఉంటే ఇక మిగతా పనులు కోసం వెళ్లే వాళ్ళు సమయం లేక చాలా అవస్థలు పడుతున్నారు. కావున ప్రభువారు దయతలచి పంచాయతీ తాలూకా త్రాగునీరు కొళాయి ఉదయం 6 గంటలకే విడిచి పెట్టే విధంగా తగు చర్యలు చేపట్టాలి అని తెలియజేశారు ఈ కార్యక్రమానికి స్వచ్ఛభారత్ జిల్లా కన్వీనర్ లింగరాజు చిట్టి బారికి, మోర్చ జిల్లా అధ్యక్షులు జన్ని పరమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు

తొలితరం జర్నలిస్ట్ మృతి

టెక్కలి, ఆగష్టు 12, మేజర్‌న్యూస్: టెక్కలికి చెందిన తొలితరం జర్నలిస్ట్, టెక్కలి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు పీ.ఎ పంతులు(90) సోమవారం మధ్యాహ్నం మృతి చెందారు. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేని కాలంలో జర్నలిస్ట్ గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఈనాడు ,ఆంధ్రభూమి, కలింగసీమ పత్రికల్లో సుదీర్ఘ కాలం సేవలు అందించారు. ఈయన మృతి పట్ల పలు జర్నలిస్ట్ సంఘాలు సంతాపం వ్యక్తం చేశాయి.

సీతంపేట ఐటీడీ ఏ బదిలీ ఆపండి

మంత్రి సంధ్యరాణి కలిసిన జేయే సి నాయకులు

సీతంపేట, ఆగష్టు 12, మేజర్‌న్యూస్: సీతంపేట జేఏసీ నాయకులు సీతంపేట ఐటిడి ఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బదిలీ నిలిపివేయాలని ఆదివాసీ సామాన్య ప్రజలు గిరిజన సంక్షేమ శాఖ మినిస్టర్ గారికి పార్వతీపురం కలెక్టర్ ఆఫీసులో వినతి పత్రం ఇవ్వడం జరిగింది మంత్రి గారు సానుకూలంగా స్పందించడం జరిగింది.నా ప్రయత్నం నేను చేస్తాను అన్నారు.ఈ కార్యక్రమం లో జేఏసీ నాయకులు మండంగి విశ్వనాధం, బిడ్డీక రామ్మోహన్, హిమరక రామస్వామి, సవర ప్రసాదరావు, మండంగి అరుణ్ కుమార్, హిమరక రవి, సవర మోహన్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

మండల న్యాయసేవ కమిటీ ఆధ్వర్యంలో పూతికవలసలో వైద్య శిబిరం

కురుపాం, ఆగష్టు 12, మేజర్‌న్యూస్: కురుపాంలోని మండల న్యాయ సేవ కమిటీ చైర్మన్ మరియు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి జే సౌమ్య జోసఫ్ ఆదేశాల వరకు సోమవారం నాడు పూతికవలస గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరంలో విద్యార్థులతో పాటు గ్రామస్థులకు మెరుగైన వైద్యాన్ని డాక్టర్లు కే సందీప్ ఈ సుకృత అందించారు మరియు ఉచితంగా మందులు పంపిణీ చేశారు మొత్తం 173 మందికి పరీక్షలు జరపగా 12 మందికి మెరుగైన వైద్యం కోసం ప్రిఫర్ చేశారు ఈ కార్యక్రమంలో న్యాయవాది బరాటం చంద్రమౌళి. వి కుమార్ స్వామి. కే అశోక్ కుమార్ తోపాటు పారా లీగల్ వాలంటీర్లు అందవరపు కోటేశ్వరరావు, వెంకట్రావు, ప్రధానోపాధ్యాయురాలు ప్రియదర్శిని, గ్రామస్తులు పాల్గొన్నారు

ఎక్కడ పడితే అక్కడే రాకపోకలకు అంతరాయం

మక్కువ, ఆగష్టు 12, మేజర్‌న్యూస్: మక్కువ నుండి సాలూరు వెళ్లే మార్గం గుంతలుమయంగా మారినందున ఎక్కడ పడితే అక్కడే రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో వాహన చోదకులు త్రీవ్ర అవస్థలుపడుతున్నారు. లోడ్ లారీలైతే గుంతల్లో దిగబడి ప్రయాణీకుల రాకపోకలకు త్రీవ్ర యిబ్బందులు తెచ్చిపెడుతున్నాయి. ఇదిలా ఉండగా గత కొన్నాళ్లుగా పారాది వంతెనపై రాకపోకలు నిలిపి వేయడంతో పార్వతీపురం నుండీ విజయనగరం వైపు వెళ్లాలన్న, విజయనగరం నుండి పార్వతీపురం రావాలన్న, భారీ వాహనాలు సాలూరు మీదుగా మక్కువ వెళ్తున్న నేపథ్యంలో ఈ రహదారి నిర్మాణానికి గత ప్రభుత్వ హయాంలో రూ 57 కోట్లు నిధులు మంజూరైనా బిల్లులు చెల్లింపులు చేయకపోవడంతో గుత్తేదారు నిర్మాణపు పనులను నిలిపివేశారు. చేసేదిలేక తవ్వేసిన రహదారిపైనే ప్రయానీకులు, వాహన చోదకులు తప్పనిసరి పరిస్థితులుల్లో రాకపోకలు కొనసాగిస్తున్నారు. భారీ వాహనాలు భారీగా తిరగడంతో చప్పబుచ్చింపేట, పాయకపాడు, సాలూరు సమీపంలో భారీగా గోతులు ఏర్పడ్డాయి. ఆ గోతుల్లోనే భారీ వాహనాలు దిగబడడంతో రాకపోకలకు త్రీవ్ర అంతరాయం ఏర్పడడంతో ప్రజలు త్రీవ్ర అసహనానికి గురౌతున్నారు.

ఎమ్మార్సీ ఎదుట ఉపాధ్యాయులు నిరసన

ఆమదాలవలస రూరల్ , ఆగష్టు 12, మేజర్‌న్యూస్: ప్రభుత్వం జారీచేసిన జీవో నెంబర్ 117 ను రద్దుచేసి పని సర్దుబాటు చేయాలని, పని సర్దుబాటు చేసే ముందు ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించా లని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయుల సంఘాల ఉమ్మడి ఐక్యవేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం మధ్యాహ్నం నాలుగు గంటల సమయంలో మండల వనరుల కేంద్రం ఎదుట ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టి మండల విద్యాశాఖ అధికారి గడ్డాపు రాజేంద్రప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు.జీవో నెంబరు 53ను పునరుద్ధరణ చేపట్టి పని సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు.పని సర్దుబాటుకు ముందుగా ఉపాధ్యాయులకు కనిపించాలని వారు ఎంఈఓ కి ఇచ్చిన ఉన్నత పత్రంలో పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో డిటిఎఫ్, యూటీఎఫ్, ఏపీటీఎఫ్, పి ఆర్ టి యు,ఎస్టియు,టిఎన్ యు ఎస్ తదితరు ఉపాధ్యాయ సంఘాలు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు, నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలి

బొబ్బిలి రోడ్డులను పరిశీలించిన ఎమ్మెల్యే బేబీనాయన

బొబ్బిలి, ఆగష్టు 12, మేజర్‌న్యూస్: బొబ్బిలి పట్టణం లో మరమ్మతులు గురైన రోడ్లు, నిర్మాణానికి సంబంధించిన అంచనాలను తయారు చేయాలని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు(బేబినాయన) సంబంధించిన ఇంజనీరింగ్ అధికారులు ఆదేశించారు .ఈ మేరకు బొబ్బిలి పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి ఫూల్ బాగ్, గొల్లవీధి మీదుగా దాడితల్లి అమ్మవారు గుడి వరకు గల రొడ్డును సోమవారం మున్సిపల్ కమిషనర్, డీఈ మరియు ఏఈ లతో కలిసి సందర్శించడం జరిగింది. రోడ్డు మరమ్మతులు,నిర్మాణ పనులకు కావలసిన ఎస్టిమేట్ ను తయారుచేయవలసినదిగా అధికారులను ఎమ్మెల్యే బేబినాయన ఆదేశించారు. అలాగే గతంలో వేసినట్లు కాకుండా నాణ్యమైన రొడ్డులను వేసేవిధంగా ఎస్టిమేట్ లను తయారు చేయాలని సూచించారు. అధికారులు ఎస్టిమేట్ లు తయారు చేసిన తరువాత జిల్లా కలెక్టర్ కి అందజేసి వీలైనంత త్వరగా నిధులు మంజూరు అయ్యేలా ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వర్క్ అడ్జస్ట్మెంట్ ను వెంటనే నిలుపుదల చేయాలి

- ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన

నరసన్నపేట, ఆగస్టు 12, మేజర్ న్యూస్: నరసన్నపేట మండల విద్యాశాఖ కార్యాలయం ఆవరణలో ఉపాధ్యాయులు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వర్క్ అడ్జస్ట్మెంట్ విధానం వల్ల ఉపాధ్యాయులకు నష్టం చేకూరుతుందని తమ నిరసన తెలియజేశారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పిలుపుమేరకు 117 జీవోకు వ్యతిరేకంగా ప్రతి మండలంలో ఉపాధ్యాయుల మిగుల పోస్టులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తామని ప్రభుత్వము జారీ చేసిన జీవో వల్ల ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరుగుతుందని దీనిని వెంటనే నిలుపుదల చేయాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. అనంతరము మండల విద్యాశాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు.

ఎంజీ ఎన్ ఆర్ ఇజీ ఎస్ నిధులతో సాగు నీటి కాల్వల పూడుకతీత పనులు

వంగర ఆగస్టు 12 మేజర్ న్యూస్: వంగర మండలంలోని ఎం జీ ఎన్ ఆర్ ఇజిఎస్ నిధులతోసాగు నీటి కాల్వ పనులను ఆయకట్టు రైతులు చేపట్టారు.మండలంలో కొండచాక రాపల్లి, కె.కొత్తవలస తదితర గ్రామాలకు సాగు నీరుకోసం మాజీ ఎంపీటీసీ సభ్యులు టీడీపీ నాయకులు బి.రమేష్ నాయుడు, బి.భాస్కర రావు అధ్వర్యంలో కొండచాకరాపల్లి గ్రామ ంనకుచెందిన ఆయకట్టు రైతులు ఆ నిధులతో ఆయా గ్రామాలకు చెందిన పంట పొలాలకు నీరు అందక పోవటంతో ఖరీఫ్ దమ్ములకు సాగు నీరుఅందక పోవటంతో ఆయకట్టు రైతులు ఎం జీ ఎన్ ఆర్ జీ ఎస్ నిధులతో ప్రధాన సువర్ణముఖీ కాల్వనుండి పిల్లకాల్వలు పూడుకతీత, చెట్లు, చెత్తాచెదారాన్ని తొలగిస్తున్నారు.ఆకాల్వ నుండికొండ చాకరాపల్లి,కొత్త వలస, కొప్పర గ్రామాలకు సంబంధించి న సుమారుగా1000 ఎకరాలసాగు భూమికినీరంధించేందువిదంగా పిల్ల కాల్వల్లో ఉన్నటువంటి పూడికలను,రైతులు తొలగిస్తున్నారు. ఈ కాల్వలు ద్వారానే ప్రధాన కాల్వనుండి పంట పొలాలకు సాగునీరు అందనుంది. కాల్వలకు అవసరమైన మరమ్మతు పనులు చేస్తుండటంతో సాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉంటుందని ఆయకట్టు రైతులు,రమేష్,భాస్కర రావుతదితర రైతులు తెలిపారు.సోమవారం నాటికి రెండు కాల్వ పనులను చేశామని,ఇంకనూ మరో (9) తొమ్మిది వరకూ ప్రధాన సువర్ణ ముఖీ కాల్వ నుండి పిల్ల కాల్వలు పనులు చేయ నున్నట్లు వారు వివరించారు.దీంతో ఆ మూడు గ్రామాల రైతులకు సంబంధించిన పంట పొలాలకు పంటపొలాలకు సాగు నీటి సమస్య తొలగ నుందని చెప్పక తప్పదు.ఇంతవరకూ వర్షాలు కురిసిన రోజుల్లో ఆయా గ్రామాల్లో దమ్ము దుక్కులు ప్రారంభించారు.ప్రస్తుతం కాల్వలు పూడిక తదితర వాటిని ఎం జీ ఎన్ ఆర్ ఇజీ ఎస్ నిధులతో రైతులు తొలాగిస్తుడటంతో ఖరీఫ్ ఉబాలు ఊపందుకొన్నాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతుల కూడా తమ పంటలను కాపాడుకోవడానికి తీవ్రంగా కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు.

ఐటిడి ఏ ప్రజాస్పందనకు 25దరఖాస్తులు

సీతంపేట, ఆగస్టు 12, మేజర్‌న్యూస్: గ్రీవెన్స్‌కి 25 మంది దరఖాస్తు చేసుకున్నారు . వీరిలో భూ సమస్యలు పరిష్కరించాలని, పట్టాలు ఇప్పించాలని పలువురు కోరారు. అదే విధంగా తమ గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని వినతులు సమర్పించారు. త్రాగునీటి సదుపాయం కల్పించాలని కొంతమంది కోరారు. ట్రైకార్ రుణాలు మంజూరు చేయాలని పలువురు వినతి పత్రాలు సమర్పించారు.

జీవో 53 ప్రకారం పని సర్దుబాటు చేయాలి

శృంగవరపుకోట, ఆగస్టు12, మేజర్‌న్యూస్: 2020వ సంవత్సరంలో విడుదల చేసిన జీవో 53 ప్రకారం పని సర్దుబాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఫ్యాప్తో ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం పట్టణంలోని విద్యా వనరుల కేంద్రం వద్ద ఆందోళన చేపట్టారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల విద్యాశాఖ అధికారి 1, నర్సింగరావు, 2, లక్ష్మి గార్లకు అందజేశామన్నారు. డిమాండ్లను పరిగణంలోకి తీసుకొని ఉపాధ్యాయ సంఘాలతో చర్చించే నిమిత్తం ఉపాధ్యాయ సంఘాలచే భౌతిక సమావేశం నిర్వహించిన తర్వాతే పని సర్దుబాటు చేయాలని కోరామని లేని ఎడల పని సర్దుబాటును బహిష్కరిస్తామని తెలుపామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు జీవి రమణ, ఎంఈఏఎస్ నారాయణ, ఏ శ్రీనివాస్, వి ఎస్ దేవుడు, ఏ రాము, జి. గణేష్ నాయుడు, జి సూరిబాబు, టి అప్పారావు, సిహెచ్ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

గజరాజులను తరలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన

-ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్



వంగర, ఆగష్టు 12, మేజర్‌న్యూస్: వంగర మండలం రాజుల గుమ్మడ.వి.వి.ఆర్.పేటలో గజరాజులు గుంపు తిరుగుతూ పంటపొలాల్లో తిష్ట వెయ్యడంతో గ్రామస్తులు భయాందోళనకు గురికావడంతో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అటవీ శాఖ అధికారులను. రెవెన్యూ .పోలీసులను అప్రమత్తం చేశారు.రైతులకు వాటివల్ల ప్రాణ నష్టం.పంటనష్టం జరగకుండా ఏనుగుల గుంపులను తరలించే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.మొక్క జొన్న.అరటి.వరి పంటలకు కొంతమేర నష్టం వాటిల్లిందని వ్యవసాయ అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు.అయితే గున్నకు ఆడ ఏనుగు జన్మనిచ్చింది. ఈ గున్న ఏనుగుకు సెక్యూరిటీగా పెద్ద ఏనుగులు కాపలా కాస్తున్నాయని అధికారులు తెలిపారు.పంట నష్టం ఎక్కువశాతం జరిగినట్లు అయితే రైతులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ హామీ ఇచ్చారు దీనిపై రైతులు అధైర్య పడవద్దన్నారు.

గంజాయి నిర్మూలనపై విద్యార్థుల ర్యాలీ

అరకులోయ, ఆగస్టు12,మేజర్‌న్యూస్: యువత జీవితాన్ని హరిస్తున్న గంజాయిని సమూలంగా నిర్మూలించాలని కోరుతూ అరకులోయ మండల కేంద్రంలో అధికారులు, విద్యార్థులు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో పలు కళాశాలలు, పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ,విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టి గంజాయి వద్దు, జీవితం ముద్దు అంటూ నినాదాలు చేశారు. స్థానిక గిరిజన సంక్షేమశాఖ కేంద్రీకృత ఆశ్రమోన్నత పాఠశాల వద్ద ప్రారంభమైన ర్యాలీ స్థానిక వైద్య విధాన పరిషత్ ఏరియా ఆసుపత్రి, స్థానిక పోలీస్ స్టేషన్ మీదుగా స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం వరకు కొనసాగింది. స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి ప్రజలకు గంజాయిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు వంతల.త్రినాధ రావు, ప్రధాని.భారతిరత్నం మాట్లాడుతూ యువత గంజాయికి ఆకర్షితులై తమ బంగారు భవిష్యత్తును సర్వనాశనం చేసుకుంటున్నారన్నారు. మత్తు పదార్థాలకు బానిసైన యువత చదువులకు దూరమవ్వడమే కాకుండా వారి ఉజ్వల భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని వారు చెప్పారు. ఇకనైన గంజాయి వల్ల జరిగే అనార్థాలను దృష్టిలో పెట్టుకొని గంజాయికి దూరంగా ఉండి విద్యాభ్యాసంపై దృష్టి కేంద్రీకరించాలని మండల విద్యాశాఖ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్కూల్ కాంప్లెక్స్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు వాసుదేవ్, రమేష్, శ్యాంసుందర్, బలరాం, మాణిక్యం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్య కూటమి ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

పోలాకి , ఆగస్టు 12, మేజర్ న్యూస్: రాష్ట్రంలో పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు,ఉన్నత విద్యా ప్రమాణాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. పోలాకి మండలం అంపలాం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ అండ్ పి గ్లోబల్,ఐఎన్ సి కంపెనీ సి ఎస్ ఆర్ యాక్టివిటీ ద్వారా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా నందిగాం గ్రామంలో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఉపాధ్యాయుల సంఖ్య పెంచాల్సి ఉందన్నారు.ఈ సమస్యని దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తక్షణమే మెగా డీఎస్సీ ప్రకటించిందన్నారు. అలాగే అంపలాం పంచాయతీలో తాగు తాగునీటి సమస్య గురించి తను దృష్టికి తెచ్చారని,ఈ సమస్య పరిష్కరించేందుకు అధికారులతో తక్షణమే మాట్లాడతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.అలాగే నందిగాం గ్రామ స్మశానానికి రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా అంపలాం గ్రామంలో పాఠశాల సచివాలయం స్థలదాత సదాశివుని చంద్రశేఖర రావు ని, వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు కృషిచేసిన పొట్నూరు వరప్రసాద్ ని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ డోల జగన్ , మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు ,మాజీ సర్పంచ్ లుకలాపు రాంబాబు, నల్లన వెంకునాయుడు ,సూరపు నారాయణదాసు,ఉప్పాడ అప్పలరెడ్డి ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు మరియు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయిలో మూడు రోజులపాటు రిఫ్రెషర్ శిక్షణా తరగతులు

యంపిడివో దేవకుమార్

మక్కువ, ఆగష్టు 12, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు రిఫ్రెషర్ శిక్షణా తరగతులను మూడు రోజులపాటు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో(12/8/24 నుండి 14/8/24 వరకు) నిర్వహించడం జరుగు తుందని యంపీడీఓ పి దేవకుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం నిర్వహించిన.ఈ శిక్షణా శిభిరంలో ముందుగా జెడ్పిటిసి మావుడి శ్రీనివాసరావు పలు విషయా లుపై మాట్లాడడం జరిగింది. అనంత రం యంపిడివో పి దేవకుమార్ మాట్లాడు తూ సర్పంచు లకు, పంచా యతీ కార్యదర్సు లకు ఈ మూడు రోజుల శిక్షణలో భాగంగా పారిశుధ్యం, తడి పొడి చెత్తలపై, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై, వీధి లైట్ లు (యల్ ఈ డి) తదితర వాటిపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అనంతరం పాఠశా లల్లో, కళాశాలల్లో మాధక ద్రవ్య రహిత ప్రతిజ్ఞను చేయించారు.ఈ కార్యక్రమంలో భాగంగా "మనం నష ముక్తి భారత్ అభియాన్" పై ఐక్య పోరాటం చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరిం చాలన్నారు. ఓ్ప అన్నది మనతోనే ప్రారంభం కావాలన్నారు. మన్యం జిల్లాలోగల మక్కువ మండలం మాధక ద్రవ్య రహిత మండలముగా మార్చేందుకు మన వంతు కృషి చేద్దామని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్సులు ఐ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

యువతే దేశానికి వెన్నుముక

-శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్-

అంతర్జాతీయ యువజన దినోత్సవంగా మొక్కలు నాటివేత

శ్రీకాకుళం, ఆగస్టు12, మేజర్‌న్యూస్: యువతే దేశానికి వెన్నుముక అని, యువశక్తి ఎంతో గొప్పదని, ఉన్నత భవిష్యత్ కోసం యువత కలలు కనాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురష్కరిం చుకొని సోమవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత దేశ అభివృద్ధికి పాటు పడాలని పిలుపునిచ్చారు. అబ్దుల్ కలామ్, ప్రధాని మోదీ, చంద్రబాబునాయుడు కూడా సాధారణ మనుషు లేనని, అయితే కష్టపడి పైకి వచ్చారన్నారు. ఇటువంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పించేందుకు చంద్రబాబు నాయుడు తీవ్రంగా కృషి చేస్తూ, వివిధ పథకాలను ప్రవేశ పెట్టార న్నారు. రాష్ట్రంలో మాదకద్ర వ్యాల మహ మ్మారిపై యువత పోరాటం చేయా లని, రాష్ట్రంలో ము ప్పును నియంత్రించడా నికి ప్రభు త్వం కట్టుబడి ఉందన్నారు. మత్తు యువత జీవితాన్ని నాశనం చేస్తోందని చెప్పారు. మత్తుకు యువత దూరంగా ఉండాలని యువత అప్రమత్తంగా ఉండాలని కోరారు. తెలిపారు. భారతదేశం, దాని మొత్తం జనాభాలో 60శాతం కంటే ఎక్కువ మంది యువతతో, ప్రపంచంలోనే అత్యంత యువ జనాభాను కలిగి ఉంది, ఇది మన దేశానికి పెద్ద వనరు అని తెలిపారు. ఆరోగ్యవంతమైన యువకులు మాత్రమే ఆరోగ్యకరమైన దేశాన్ని నిర్ధారిస్తారు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్పప్నిల్ దినకర్, జెసీ ఫర్మాన్ అహ్మద్, డీఆర్‌పీడీ శాంతి, అధికారులు, నాయకులు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు జోగినాయుడు, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి

కోటబొమ్మాళి, ఆగష్టు 12, మేజర్‌న్యూస్: సమాజాన్ని యువతను సన్మార్గం నుంచి చెడు అలవాటులను దారి తీస్తు మత్తుకు అలవాటు చేస్తున్న మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, అంతేకాకుండా వాటిని నిర్మూలిద్దామని స్థానిక వంశధార విద్యా సంస్థల కరస్పాండెంట్ చింతాడ అనిరుద్రుడు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు సోమవారం స్థానిక వంశధార విద్ద సంస్థలు, అన్ని పాఠశాలల, కళాశాలల ఉపాధ్యాయులు పిలుపు నిచ్చాయి. మారకద్రవ్యాలు నిర్మూరిద్దామనే నినాదాలు చేస్తూ ప్రతిజ్ఞచేయించి పాఠశాల అవరణలో మొక్కలు నాటారు. ఒక్క విద్యార్థి ఒక్కొ మొక్కను నాటాలని పాఠశాల, కళాశాల నుంచి విద్యార్థి వెళ్ళేలోపల అ మొక్క ప్రాణం పోసేవిధంగా బాద్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వంశధార విద్యా సంస్థల ప్రిన్సిపాల్ డివి. రమణమూర్తి, ఎన్, వెంకటేశ్వరావు, శ్రీనివాస్ రావు, ధరణి, ధనలక్ష్మి, వెంకటరమణ తదితరులు ఉన్నారు.

అరకులోయలో పరిసరాల పరిశుభ్రత

అరకులోయ, ఆగస్టు12, మేజర్ న్యూస్: ప్రముఖ పర్యాటక కేంద్రం అరకులోయలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి.దాసుబాబు నేతృత్వంలో పారిశుద్ధ్య కార్మికులు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు.పారిశుద్ధ్య లోపంతో వ్యాధులు ప్రబలుతున్నాయని, మురుగు నీటినిల్వతో దోమలు వృద్ధి చెందుతున్నాయని, తుఫాను ప్రభావంతో వరుసగా గత రెండు వారాలు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు ప్రధాన రహదారిలో పిచ్చి మొక్కలు వేపుగా పెరిగిపోయాయని గుర్తించిన సర్పంచ్,వార్డు మెంబర్లతో కలిసి పారిశుద్ధ్య కార్యక్రమాన్ని కార్మికులతో నిర్వహించారు. ప్రధాన రహదారి డివైడర్ మధ్యలో ఎదిగిన పిచ్చి మొక్కలు, మురుగు కాల్వలో నిల్వ మరుగు నీటిని, ప్రధాన కూడళ్ళలో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని తొలగించారు. అరకులోయలో పారిశుద్ధ్యం పనులు చేపట్టి అంతా పరిశుభ్రం చేయించిన సందర్భంగా సర్పంచ్ పెట్టెలి.దాసుబాబు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలని కోరారు. ముఖ్యంగా పాలిథిన్ సంచులు, సీసాలు, గ్లాసుల వంటి వాటికి అందరూ దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెదలబుడు మేజర్ పంచాయతీ కార్యదర్శి పాలక.రాజ్ కుమార్, వార్డు సభ్యులు ప్రసాద్,కిముడు. త్రినాధ్, నాగరాజు, పాడిచందు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

నరసన్నపేట, ఆగస్టు 12, మేజర్ న్యూస్: నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఆటల పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు ఉద్దేశించి పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ వెలమల కామేష్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొని రాణించాలని, క్రీడల వల్ల జాతీయస్థాయిలో ప్రతిభ పాఠవాలు వెలుగులోకి వస్తాయని, అంతర్జాతీయ గౌరవాన్ని కూడా క్రీడ దక్కిస్తుందని అన్నారు.యువజన దినోత్సవం సందర్భంగా క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆటల్లో రాణించిన విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా బహుమతులు అందజేసేందుకు ఏర్పాటు చేస్తున్నామని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి గొద్దు చిట్టిబాబు, తెలుగుదేశం నాయకులు శిమ్మ లక్ష్మణరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పైడి వెంకటరావు, ఉపాధ్యాయుల సాయి శ్రీనివాస్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారిశుద్యం పంచాయతీ పాలన పై శిక్షణ

లక్కవరపుకోట, ఆగస్టు 12, మేజర్ న్యూస్: మండల కేంద్రం లోని ఎంపీడీఓ సమావేశమందిరంలో పంచాయతీ సర్పంచ్ లు గ్రామ కార్యదర్శులకు ఏపీ ఎస్ ఐ ఆర్ డి ఏ కార్యాచరణ ప్రణాళిక 24-25 పై మూడు రోజుల శిక్షణా కార్యక్రమములో భాగంగా సోమవారం గ్రామాలలో పారిశుద్యం ఎలా నిర్వహించాలి గ్రమాబివృద్ధిని దృష్టిలో పెట్టుకుని పాలన ఎలా చెయ్యాలి అనే అంశం పై సర్పంచ్లు కార్యదర్శులకు అవగాహనా కల్పించారు ఈ శిక్షణా కార్యక్రమాన్ని మినిస్ట్రీ అఫ్ పంచాయతీ రాజ్ అధికారి నాగరాజు పర్యవేక్షించారు అని ఎంపీడీఓ ఇంచార్జ్ ఈ ఓ అర్ డి జ్ఞానేస్వరరావు ఇంకా రెండు రోజులు ఈ శిక్షణ ఉంటుంది అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు అందరూ పాల్గొన్నట్లు ఆయన తెలిపారు

పంచాయితీ ఆదాయ వనరుల వసూళ్లలో నిర్లక్ష్యం

- సిబ్బందిపై ప్రశ్నల వర్షం కురిపించిన వార్డు సభ్యులు - గ్రామపంచాయతీ సాధారణ సమావేశంలో వాడిగా వేడిగా చర్చ

నరసన్నపేట, ఆగస్టు, 12 మేజర్‌న్యూస్: నరసన్నపేట మేజర్ పంచాయతీ సాధారణ సమావేశాన్ని సర్పంచ్ బురల్లి శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీ ప్రధాన ఆదాయ వనరులు అయినా ఇంటి పన్ను వసూలు, వేలంపాటదారుల నుండి వసూలు చేయవలసిన వస్తువులు, పన్ను ఎగవేతదారులపై తీసుకోవలసిన చర్యలపై, సిబ్బంది నిర్లక్ష్య ధోరణి పట్ల సభ్యులు ప్రశ్నల వర్షం కురిపించారు. డిమాండ్ రసీదులు కూడా ఇంటి పన్ను బకాయి దారులకు ఇవ్వకుండా తాత్సర్యం చేయడంపై మండిపడ్డారు. రెండు రోజుల్లో ఇంటి పన్ను బకాయి దారులకు రసీదులు ఇచ్చేందుకు చర్యలు చేపడతామని కార్య నిర్వహణ అధికారి సవర చిన్నారావు హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీ పరిధిలోని చెరువులను సంరక్షించే బాధ్యతను పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టాలని సభ్యులు సూచించారు. వేలం పాట దారులు చెల్లించవలసిన రుసుమును వెంటనే పంచాయితీకి జమ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని, కళాశాల రహదారి ఆక్రమణలకు గురవుతుందని దానిపై చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని సభ్యులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. 14 ఫైనాన్స్ నిధులు కోవిడ్ సమయంలో గ్రామపంచాయతీ నుండి పది లక్షల రూపాయలను జిల్లా పంచాయతీ కార్యాలయానికి బదిలీ చేయడం జరిగిందని, వాటిని తిరిగి రప్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలనిసభ్యులు సూచించారు. దీనిపై డిపిఆర్ఓకి విజ్ఞాపన చేస్తామని ఈవో సమాధానం ఇచ్చారు. గ్రామపంచాయతీ ప్రధాన ఆదాయ వనరులుపై సిబ్బంది దృష్టి సారించాలని ఈ సందర్భంగా వార్డు సభ్యులు సూచించారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, వార్డు సభ్యులు కోరాడ చంద్రభూషణ గుప్తా, పొట్నూరు కృష్ణ ప్రసాద్, బుజ్జి, గొలివి రామారావు, బి వి ఎస్ శర్మ, నీలం రాజు కార్య నిర్వహణ అధికారి సవర చిన్నారావు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం స్వాగతం

జలుమూరు, ఆగస్టు12, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీముఖలింగం గ్రామంలో శ్రీకాకుళం అందత్వ నివారణ శ్రీముఖలింగం గిరిదారి ఫీలింగ్ స్టేషన్ బొంగు దొరబాబు సమక్షంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు 55 మందికి పరీక్షలు నిర్వహించగా 22 మంది కంటి చికిత్సకు ఎంపికయ్యారని శంకర్ ఫౌండేషన్ వైద్యాధికారిని రుచిత తెలిపారు వైద్య సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలపై అవగాహన ర్యాలీ

అరకులోయ, ఆగస్టు12, మేజర్ న్యూస్: అరకులోయలో మత్తు పదార్థాలపై సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. గిరిజన ప్రాంతం లో గంజాయి సాగు, రవాణా, నాటు సారా తయారీ, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అరకులోయ సర్కిల్ పోలీసులు అప్రమత్తమయ్యారు. మాదకద్రవ్యాలను కట్టడి చేయడంలో భాగంగా వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేయడంతో పాటు కళాశాలలు, పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. అంతేకాకుండా మత్తు పదార్థాలపై మండల, పంచాయతీ కేంద్రాలు, ప్రధాన గ్రామాల్లో ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, విద్యార్థులతో పోలీసు యంత్రాంగం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ప్రారంభమైన ర్యాలీ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం మీదుగా నాలుగు రోడ్ల కూడలి వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో అరకులోయ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్. రుద్ర శేఖర్, స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఆర్. సంతోష్, మండల గిరిజన సంక్షేమశాఖ సహాయ అధికారి మల్లికార్జునరావు, పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు, వ్యాపారులు విద్యార్థులు పాల్గొన్నారు.

"పాఠశాల సంసిద్ధత,బాలవికాస్"కార్యక్రమం

శ్రీకాకుళం, ఆగస్టు 12, మేజర్‌న్యూస్: యూత్ క్లబ్ - బెజ్జి పురం, స్వచ్ఛంద సేవా సంస్థ శ్రీకాకుళం జిల్లాలో గార, శ్రీకాకుళం రూరల్, ఎచ్చెర్ల, పొందూరు, జి. సిగడాం, లావేరు, రణస్థలం మండలాల్లో "పాఠశాల సంసిద్ధత మరియ బాలవికాస్" కార్యక్రమం ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ యు.ఎస్. ఎ. వారి సహకారంతో, జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ, భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా 2023-24 సంవత్సరంలో పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన 16 మందికి 1,40,000/- రూపాయలు (12 మందికి 10,000/- రూపాయలు వంతున, నలుగురికి 5000 రూపాయలు వంతున)నగదు పురస్కారం అందిస్తున్నది. ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన 11 మంది కి రూ.1.00 లక్ష నగదు పురస్కారాలు అందిస్తున్నది. 47 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన 49 మందికి 2000/- రూపాయలు వంతున నగదు పురస్కారం అందిస్తున్నది ఈ బాల బాలిక లకు ఈ పురస్కారాల ను 13-08-2024 వ తేదీన ఉదయం 10:30 గంటలకు ప్రభుత్వ మహిళ కళాశాల ఆడిటోరియం లో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యస్. తిరుమల చైతన్య, జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి ఎస్. తవిటి నాయుడు మున్నగు విశిష్ట అతిథుల చేతుల మీదుగా అందిస్తుంది.

స్వాతంత్ర దినోత్సవం పై ర్యాలీ

సారవకోట, ఆగస్టు 12, మేజర్ న్యూస్: 785 స్వాతంత్ర దినోత్సవం ను పురస్క రించుకొని ప్రతి ఒక్క ఇంటిపై జాతీయ జెండా ఆగస్టు 15 రోజునరెపలపలాడు తూ కనిపించాలని సారవ కోట మండల ం అవలింగి గ్రామానికి చెందిన జె బి టి పాఠశాల విద్యార్థులు బుడితి అవలింగి చీడిపుడి గ్రామాల్లో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు జోగు మహంతి మోహన్‌గాంధీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎంతో ఉత్సాహంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు

భావనపాడులో విజయవంతమైన రక్తదానం

సంతబొమ్మాళి, ఆగస్టు 12, మేజర్‌న్యూస్: నిరుపేద అభాగ్యులకు యువత రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని ఆ నలుగురు ట్రస్ట్ అధ్యక్షులు సాన ఈశ్వరరావు కోరారు.అలాగే ఆ నలుగురు ట్రస్ట్ ఆధ్వర్యంలో భావనపాడు లో జరిగిన మెగా రక్తదాన శిబిరంలో 53 యువత స్వచ్ఛందంగా రక్తదానం చేశారు .ఆ నలుగురు ట్రస్ట్ అధ్యక్షులు సాన ఈశ్వరరావు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా ఆ నలుగురు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో వేల మందికి సరైన సమయానికి రక్తం అందించడం జరిగిందని,స్వచ్ఛందంగా యువత ముందుకు రావడమే దీని కారణమని అన్నారు .అలాగే ఎప్పటికీ యువత స్వచ్ఛందంగా రక్తదానం చేస్తూ మరెన్నో వేల మందికి ప్రాణదాతలు అవుతారని కోరారు . గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువకులు ముందుకు వచ్చి రక్త దాతలుగా నిలవాలని ఆయన అన్నారు.ఈ రక్తదాన శిబిరంలో భావనపాడు గ్రామ యువత రామ్మోహన్,దుర్యోధన, సురేష్, రాజు, సాయికుమార్, జీవితేశ్వర రావు ఆ నలుగురు ట్రస్ట్ సభ్యులు సాన ఈశ్వరరావు, టెంక తేజేశ్వరరావు ,మన్మదరావు, హేమసుందర్ ,విగ్నేష్, రాజు, నరేష్,భావనపాడు గ్రామ పెద్దలు గొరకల ఆదినారాయణ, అడ్ల దానేసు, కారాడ మురళి, కారాడనీలకంఠం బై తులసీదాసు, కారాడ పరమేశ్వర రావు,నీలాపు రాజు, సూరాడ జానకిరావు, సూరాడ గురు భక్తు లు,వంక గురుమూర్తి,తరిణీ కామేశ్వరరావు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

అకారణంగా తొలగించారు

కోటబొమ్మాళి, ఆగస్టు 12, మేజర్‌న్యూస్: మండలం మాసాహెబ్‌పేట పంచాయతీ కమలనాభపురం గ్రామంలో గల యంపీయుపీ పాఠశాలలో విద్యార్థులకు 20 ఏళ్లుగా వంటచేస్తున్నానని, ఈ 20ఏళ్లలో ఏ ఒక్క విద్యార్థికాని, వారి తల్లిదండ్రులు కానీ భోజనం బాగులేదని పిర్యాదు కూడా చేయలేదని, ఏ తప్పు చేయకపోయిన అకారణంగా మండల విద్యాశాఖాధికారి ఆదేశాలమేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నన్ను తొలగించారని పాల చిట్టెమ్మ సోమవారం విలేకర్లు ముందు వాపోయింది. నేను నిరుపేదరాలునని , నా జీవన బృతికి వంటచేస్తూ నా కుటుంబాన్ని ప్రోహించితినని అమె తెలిపారు. దీనిపై స్థానిక తహసీల్దార్, మండల విద్యాశాఖాధికారులు స్పందించి తమకు మళ్లి వంట పని ఇవ్వాలని అమె వారికి వినతి పత్రం అందజేశారు. ఈమెతో పాటు సర్పంచ్ సంపతిరావు ధనలక్ష్మి హేమసుందరరాజు, సిగిలిపెల్లి అప్పన్నలు ఉన్నారు.

బార్ పై పంచాయతీ సమావేశంలో వార్

నరసన్నపేట, ఆగస్టు 12, మేజర్‌న్యూస్: నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలో స్థానిక పల్లిపేట జంక్షన్ వద్ద శివాలయం ఎదురుగా ఏర్పాటుచేసిన బార్ పర్మిషన్ పై గ్రామపంచాయతీ సాధారణ సమావేశంలో వాడిగా వేడిగా చర్చ జరిగింది. ఒక దశలో వార్డు సభ్యులు వ్యక్తిగత ఆరోపణలు చేసుకున్నారు. గ్రామపంచాయతీ ఎటువంటి అనుమతులు ఇవ్వకుండా బార్ నిర్వహణపై సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు గ్రామపంచాయతీ వద్ద ఎటువంటి సమాచారము లేకపోవడం గమనార్హం. గత రెండేళ్ల నుండి నిర్వహిస్తున్న బార్ నిర్వహణపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు రాక పరస్పర ఆరోపణలు చేసుకున్న వార్డు సభ్యులు. సీనియర్ వార్డు సభ్యులు ఒకరు ఉపయోగించిన భాష పై అసహనం వ్యక్తం చేసిన టిడిపి వార్డు మెంబర్, బార్ నిర్వహిస్తున్న భవనాలకు గ్రామపంచాయతీ ఆమోదం లేదని, ఎన్ ఓ సి కూడా లేకుండా బార్ నిర్వహణపై సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. నరసన్నపేట పట్టణంలో అనుమతి లేని నిర్మాణాలు, చెరువులో నిర్మిస్తున్న నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని వార్డు సభ్యులు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి నోటీసులు అందజేస్తామని 'ఈ.వో ' ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కళాశాల రహదారిలో ఆక్రమణలు పెరిగి రోడ్లపైనే వ్యాపార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వాటిపై చర్యలు చేపట్టాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ బూరల్లి శంకర్, ఉపసర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, వార్డు సభ్యులు ఈవో సవర చిన్నారావు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళను చంపి బంగారు ఆభరణాలు చోరీ

బాడంగి, ఆగస్టు 12, మేజర్‌న్యూస్: మండలంలోని ముగడ న్యూ కాలనీకి చెందిన గెద్ధ కృష్ణవేణి అమ్మ (60) ను గుర్తుతెలియని దుండగులు ఆదివారం రాత్రి చంపి ఆమె వద్ద ఉన్న విలువైన సుమారుగా (6 1/4) ఆరుంపావు తులాల బంగారాభరణాలను చోరీ చేశారు పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి మృతురాలు కృష్ణవేణి అమ్మ భర్త నారాయణ అప్పలనాయుడు టీచర్ 2018 వ సంవత్సరంలో మరణించారు ఆమెకు ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు హరికృష్ణ చిన్న కుమారుడు నాగేంద్ర కుమార్ కు వివాహాలు జరిగి పోయాయి బ్రతుకుతెరువు కోసం వారు పెద్దవాడు విశాఖపట్నంలోనా చిన్నవాడు పాలకొండలోన నివాసం ఉంటున్నారు కృష్ణవేణి అమ్మ ఒంటరిగానే ఇంట్లో ఉంటుంది కుమారుడు నాగేంద్ర కుమార్ పది రోజులకు ఒకసారి అమ్మను చూడడానికి వచ్చి వెళ్తూ ఉంటాడని గత నెల27వ తేదీన అమ్మను చూడ్డానికి వచ్చి చూసితిరిగి వెళ్లిపోయాడని సోమవారం ఉదయం ఇంట్లో నుంచి గ్యాస్ వాసన రావడంతో ప్రక్కనే ఉన్న వరుసకు అక్క అయినా తెంటు లక్ష్మి నాగేంద్ర కుమార్ కు ఫోన్ చేసి ఇంట్లో నుంచి గ్యాస్ వాసన వస్తుంది కానీ ఇంటికి రెండు వైపులా తలుపులు వేసి ఉన్నాయని చెప్పిందని వెంటనే ఇరుగు పొరుగు వారికి ఫోన్ చేసి అమ్మ వచ్చిందా అని సమాచారం అడగగా రాలేదని వారు అనడంతో గాబరా పడి బాడంగి ఎంపీటీసీ దేవరపల్లి శ్రీనివాసరావుకు ఫోన్ చేసి తలుపు తాళం పగులకొట్టి ఇంటి లోపలికి వెళ్లి చూడండి అని తెలిపానని ఆ విధంగా వారు చేసి చూడగా మా అమ్మ కృష్ణవేణి మగతజీవిగా పడి ఉండడం గమనించి ఇంట్లో నుంచి ఆమెను బయట వరండాలో పడుకోబెట్టారు నేను వచ్చి చూడగా మృతురాలు పొట్టపై కాలిని గాయం మెడ భాగంలో కమిలినట్లు ఉన్నది అని ముక్కులో నుంచి రక్తం కారినట్లు నోట్లో నుంచి నాలుక బయటకు వచ్చి ఉన్నదని ఒంటి మీద ఉన్న బంగారు ఆభరణాలు లేవు అని గుర్తుతెలియని వ్యక్తులు బంగారం కోసం ఈ విధంగా చేసి ఉండవచ్చని మృతురాలు కుమారుడు నాగేంద్ర కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి బాడంగి ఎస్సై ఆర్ జయంతి బొబ్బిలి డిఎస్పి శ్రీనివాసరావు బొబ్బిలి టౌన్ సిఐ తెర్లాం రామభద్రపురం ఎస్ఐలు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు స్పెషల్ డాగ్ స్క్వాడ్ ను తీసుకువచ్చారు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు బాడీని పోస్టుమార్టం నిమిత్తం బాడంగి సిహెచ్సికి తరలించారు

ప్రభుత్వ మహిళా కళాశాలలో "నేషనల్ లైబ్రేరియన్స్ డే" కార్యక్రమం

లశ్రీకాకుళం, ఆగస్టు 12, మేజర్‌న్యూస్: ప్రభుత్వ మహిళా కళాశాల నందు 12 -8-2024 తేదీన డాక్టర్ ఎన్.ఆర్ రంగనాథన్ (లైబ్రరీ సైన్స్ పితామహుడు) గారి జయంతి సందర్భంగా "నేషనల్ లైబ్రేరియన్స్ డే" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపల్ పైడి. శంకర నారాయణ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ వినియోగాన్ని పెంపొందించుకోవాలని నేటి పరిస్థితులకు అనుగుణంగా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. పుస్తక పఠనం యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. కళాశాల లైబ్రరీయన్ పి. ఎల్ .పి. భారతి ఈ సందర్భంగా -లైబ్రరీ పితామహుడు రంగనాథ సేవలను విద్యా ర్థినులకు వివరించారు .విద్యార్థులు ప్రతి రోజు లైబ్రరీ వినియోగిం చుకొని పోటీ తత్వాన్ని పెంపొం దించుకో వాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమం లో కళాశాల అకాడ మిక్ కోఆర్డినేటర్ సి.హెచ్ కృష్ణారావు ఐ. క్యూ.ఎ. సి కోఆర్డినేటర్ ఎస్. పద్మా వతి , మైక్రోబయాలజీ అధ్యాపకురాలు డాక్టర్ సి. హెచ్.లలిత , లైబ్రరీ ఇంచార్జ్ ఐ. హేమ పద్మజ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ శ్రీమతి టి. ఆదిలక్ష్మి , కామర్స్ విభాగాధిపతి ఎల్.కృష్ణారావు మరియు లైబ్రరీ సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థినులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం

శ్రీకాకుళం,ఆగస్టు 12, మేజర్‌న్యూస్: జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భముగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ %ఉ% శిక్షణ,మినిస్ట్రీ ఆఫ్ ఫిషరీస్, పశుసంవర్ధక మరియు పాడి పరిశ్రమ, విశాఖపట్నం మరియు మత్స్యశాఖ, శ్రీకాకుళం వారు సంయుక్తంగా తేది 12.08.2024 న అంబేద్కర్ కళా మందిరం, శ్రీకాకుళం లో మత్స్యకారులకు ఉపయోగపడు ఫిషింగ్ వెస్సెల్ కమ్యూనికేషన్ మరియు సపోర్ట్ సిస్టం వాటిపై వర్క్ షాప్ /ప్రదర్శన నిర్వహించడం అయినది.ఈ ప్రదర్శనలో భాగంగా ట్రాన్స్ ఫా0డర్ వినియోగము వలన చేపల వేట చేయు మత్స్యకారులకు నేరుగా చేపలు లబించు ప్రదేశములు చేరుటకు మరియు ఆత్యయిక పరిస్థితులలో ఒడ్డు నుంచి సహాయం పొందుటకు మరియు అంతర్జాతీయ సముద్ర సరిహద్దు రేఖ దాటకుండా నివారించుటకు, పట్టుబడిన చేపల వివరాలను నేరుగా కొనుగోలుదారులకు పంపించి మంచి మార్కెట్ ధరలు పొందుటకు ఈ ట్రాన్స్ పొండర్ ను ఏ విధంగా వినియోగించుకోవచ్చునో ప్రదర్శించడమైనది. ఈ ట్రాన్స్ ఫా0డర్ ఖరీదు రూ. 40,000/- లు ఉంటుంది. దీనిని మత్స్యకారుల పడవలలో అమర్చుకొనుటకు పూర్తిగా ఉచితముగా ప్రభుత్వం సరఫరా చేయనున్నది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డా. యు. శ్రీధర్, సైంటిస్ట్ ఇన్ చార్జ్, సెంట్రల్ ఇనిస్టిట్యూట్ అఫ్ ఫిషరీస్ టెక్నాలజీ, విశాఖపట్నం, డా. జయసింహ మీనా, డిప్యూటీ డైరెక్టర్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ శిక్షణ, విశాఖఎ ట్నం. పి.వి. శ్రీనివాస రావు, డిప్యూటీ డైరెక్టర్, మత్స్య శాఖ, శ్రీకాకుళం,.బిషోయ్, డిప్యూటీ డైరెక్టర్, సెంట్రల్ ఇనిస్టిట్యూట్ అఫ్ ఫిషరీస్ నాటికాల్ మరియు ఇంజనీ రింగ్ ట్రయినింగ్, విశాఖ పట్నం , డా. స.హెచ్. బాల క్రిష్ణ, సైంటిస్ట్ ఇన్‌చార్జ్, కృషి విజ్ఞాన కేంద్రం, ఆమదాలవలస మరియు పి. కోటేశ్వర రావు, రిటైర్డ్ అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ వారు పాల్గొని ప్రసంగించారు. మరియు వర్చువల్ ప్రదర్శనలో ఇస్రో కి చెందిన శాస్త్రవేత్తలు డా. రీతు మీనా మరియు డా. సాయి కృష్ణ స్పేస్ అప్లికేషన్స్ మత్స్యకారులకు ఏ విధముగా ఉపయోగపడుతుంది. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు.విశాఖపట్నం వారు ట్రాన్స్ ఫొండర్‌ను ఉపయోగించడం ద్వారా మత్స్యకారులకు చేపల లభ్యత, ప్రాణ రక్షణ తుఫాన్లు సమాచారన్ని ఏ విధంగా పొందవచ్చో ప్రదర్శన చేసి చూపించడం జరిగినది. ఈ వర్క్ షాప్ కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మత్స్యశాఖ అధికారులు 40 మంది, ఫిషరీస్ కోర్సు చదువుతున్న విద్యార్థులు 60 మంది, సాగర మిత్రలు 50 మంది వెరసి మొత్తం 300 మంది హాజరైనారు మరియు వర్చువల్ గా 300 మంది హాజరైనారు అని ఫై.వి.శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టర్, మత్స్యశాఖ, శ్రీకాకుళం వారు ఒక ప్రకటనలో తెలియజేసినారు.

ఎయిడ్స్‌పై అవగాహన కోసం'మీకోసం'

రెండు నెలలపాటు జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు

లాంఛనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, ఆగస్టు 12 , మేజర్ న్యూస్: హెచ్ఐవి, లైంగికంగా సంక్రమించే ఇతర అంటువ్యాధుల గురించి సమాచారాన్ని అందించేందుకు, ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రెండు నెలలపాటు నేకో (నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ) నేతృత్వంలో "మీకు తెలుసా " పేరిట "ఇంటెన్సిఫైడ్ ఐఇసి క్యాంపెయిన్" కార్యక్రమాన్ని జిల్లాలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ తో కలసి సోమవారం ఉదయం జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో కార్యక్రమాన్ని ఆయన లాంచనంగా ప్రారంభించారు. అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా ఆగస్టు 12 నుంచి రెండు నెలల పాటు నిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రముఖులు, విద్యావేత్తలు, ఉద్యోగులు, కమ్యూనిటీ ఛాంపియన్లు, విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి మీనాక్షి మాట్లాడుతూ జనాభాలో హెచ్ఐవి, సుఖ వ్యాధులు(ఎస్టీఐ) ల గురించి పరిజ్ఞానం, అవగాహన పెంపొందించందానికీ, సురక్షిత పద్ధతులు, హెచ్ఐవి ఉన్నవారి పట్ల వివక్ష తగ్గించేందుకు, ప్రజల్లో అవగాహన కలిగించి తద్వారా ఎక్కువ మంది హెచ్ఐవి పరీక్షలు చేసుకునేందుకు ముందు కొచ్చేలా నేకో ఆదేశాలక నుగుణంగా అవగాహనా కార్యక్రమాల్ని నిర్వహి స్తామని వివరించారు. రాష్ట్రంలో ఈ ఇంటె న్సిఫయిడ్ ప్రచార కార్య క్రమాన్ని మీకు తెలుసా? అన్న నినాదంతో ఎపి శాక్స్ చే ప డ్ తో ం ద ని అన్నారు.ప్రతీ వారం ఒక్కోనినాదంతో 8 వారాల పాటు 1) ప్రసార మార్గాలు, నివారణ వ్యూహాలు 2) అనుమానాలు, అపోహలు 3) రిస్క్ అవగాహన మరియు సేవల ప్రచారం 4) జాతీయ టోల్ ఫ్రీ ఎయిడ్స్ హెల్ప్ లైన్ ప్రచారం 1097, 5) కండోమ్ ప్రమోషన్, సురక్షితమైన లైంగిక ప్రవర్తనలు 6) నివారణ, చికిత్స 7) మాదకద్రవ్యాల వాడకం 8) కళంకం, వివక్ష పేరిట కార్యక్రమాలకు రూపకల్పన చేశామన్నారు. హెచ్ఐవి అనుమానం ఉన్నవారంతా సిగ్గు పడకుండా తప్పనిసరిగా రక్త పరీక్ష చేయించుకుని, ఒక వేళ హెచ్ఐవి పాజిటివ్ అని బయటపడితే ఎఆర్‌టి సెంటర్లలో పేర్లను నమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగా మందులు తీసుకుని ఈ వైరస్ నుండి పూర్తిగా కోలుకుని ప్రాణాల మీదకు రాకుండా కాపాడుకోవచ్చని కోరుతున్నామన్నారు.

గ్రామ స్థాయిలో గ్రామ సభలు నిర్వహించి హెచ్ఐవి ఎలా సోకుతుంది, ఎలా నివారించవచ్చు? వ్యాధి సోకినా వారి పట్ల ప్రేమతో కలసి మెలసి ఎలా జీవించాలనే విషయాల్ని తెలియజేస్తామని, గ్రామాధికారులు, విద్యార్థులు ఆరోగ్య కార్యకర్తలు ఈ సభల్లో పాల్గొంటారని, కళా ప్రదర్శనలు నిర్వహిస్తామని, సామాజిక మాధ్యమాలద్వారా వీడియోలు, మీమ్స్, వంటి వాటి ద్వారా అవగాహన కల్పిస్తామని, పట్టణాలలోని అతి జన సాంద్రత కలిగిన ప్రాంతాల్లో ఆరోగ్య కార్యకర్తలు ఇంటి-ఇంటి ప్రచారం చేస్తారని ఆమె వివరించారు. కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేసేందుకు వివిధ ప్రభుత్వ శాఖల సహకారం అవసరమని ఆమె కోరారు.

గ్రామ అభివృద్ధి ప్రణాళిక లో సర్పంచ్‌లు పాత్ర కీలకం

బొబ్బిలిరూరల్, ఆగష్టు12, మేజర్‌న్యూస్: గ్రామ అభివృద్ధి ప్రణాళిక లో సర్పంచ్ లు పాత్ర కీలకమని ఎంపిడిఓ పి. రవికుమార్ తెలిపారు.ఈ మేరకు సోమవారం బొబ్బిలి మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సర్పంచులకు మరియు పంచాయతీ కార్యదర్శులకు సంయుక్తంగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈ శిక్షణా తరగతులు 12వ తారీకు నుంచి 14 వ తారీకు వరకు కొనసాగుతాయని ఎంపీడీవో తెలిపారు .గ్రామాభివృద్ధికి సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు సమావేశం ఏర్పాటు చేసుకోవాలి అని తెలిపారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులను ప్రతి రోజూ చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అరసాడ శంకర్రావు, ఈఓపిఆర్డీ అల్లు భాస్కరరావు, ఆయా సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బొత్సకు అభినందనలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే శంభంగి

బొబ్బిలి, ఆగష్టు 12, మేజర్‌న్యూస్: విశాఖ ఎం ఎల్ సి ఎన్నికల నామినేషన్ సందర్భంగా మాజీ మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ ని కలిసి మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా శంబంగి మాట్లాడుతూ ఎం ఎల్ సి ఎన్నికల్లో బొత్స అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈయనతో పాటు విజియనగరం జిల్లా వైఎస్సార్ సీపీ నాయకులు బొత్స కాశీనాయుడు బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేఖ ర్యాలీ

పాలకొండ, ఆగస్టు 12, మేజర్‌న్యూస్: పట్టణం లో భారీ ఎత్తున ఎస్సీ వర్గీకరణ వ్యతి రేఖ ర్యాలీ జరిగింది. వీర ఘట్టం రోడ్ కార్గిల్ సెంటర్ నుండి యలాం సెంటర్ లో వున్న అంబేద్కర్ విగ్రహం వరకు మాలలు కదం తొక్కారు. రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణ తీర్పును కేంద్రం పునః సమీక్షించాలని ,రాష్ట్రం లో ప్రభుత్వం జిల్లా వారీగా వర్గీకరణ చేస్తామనడం రాజ్యాంగ విరుద్ధమని,దళితులు ఐక్యంగా ఉండాలని నినాదాలు చేసారు.అదే విధంగా మాలలు ఐక్య మాల పోరాటం అందరూ ఒకే గూటికి చేరి పోరాటం ఉధృతం చేయాలని మాజీ పార్లమెంట్ సభ్యుడు హర్ష కుమార్ నాయకత్వంలో చేయాలని తీర్మానించారు. ఈ ఈ సందర్భంగా దళిత సంఘం నాయకులు భరత్ భూషణ్, లిల్లీ పుష్పనాదం మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పునకు ఏకపక్షంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాలలకు మద్దతు ఇవ్వాలని కోరారు. కోర్టు తీర్పును స్వాదిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పడం సరైన పద్ధతి కాదన్నారు. ఈరోజు జరిగిన నిరసన కార్యక్రమం ప్రారంభం మాత్రమే అని చెప్పారు. ఇదే నిర్ణయాన్ని కొనసాగిస్తే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.కార్యక్రమంలో డివిజన్ పెద్ద ఎద్దు లిల్లీ పుష్ప నాధం, రాష్ట్ర మాల రాష్ట్ర కన్వీనర్ నూతలపాటి భరత్ భూషణ్, మన్యం జిల్లా కన్వీనర్ బత్తిన మోహన్, లుంబూరు సర్పంచ్ ఉపేంద్ర కుమార్, కొంచాడ జాన్,గణేష్ బాబు,జీవరత్నం, రామా రావు,నాగరాజు మడపల ప్రసాద్, గురుబిల్లి రవికుమార్, తదితరులతో పాటుగా దళిత యువసేన సంఘ సభ్యులు పొట్నూరు రమేష్, ధర్మాన వెంకటరమణ,బాసూరు గ్రామం, కోటపల్లి, తంపట పల్లి, అన్నవరం, అట్టలి,ఇతర గ్రామాల నుండి ప్రజలు హాజరైనారు తదుపరి 21 వ తేదీన దేశ వ్యాప్త భారత్ బంద్ ను కూడా జయప్రదం చేయాలని కోరారు.

శారీరక వైకల్యం గల పిల్లలను

బాధ్యతగా సంరక్షించాలి

- స్థానిక జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత

కోటబొమ్మాళి, ఆగస్టు 12, మేజర్ న్యూస్: సాధారణ పిల్లల కన్నా మానసిక మరియు శారీరక వైకల్యం ఉన్న పిల్లలను బాధ్యతగా సంరక్షించాలని మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు ,జూని యర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్. ప్రసన్న లత అన్నారు. రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక భవిత కేంద్రమునందు మానసిక, శారీరక వైకల్యం ఉన్న పిల్లలు, వారి సంరక్షకులతో అమె అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ పిల్లలందరికీ ఇటువంటి సహాయం కావాలన్నా సరే అందిస్తామన్నారు. అలాగే ఇటువంటి వారికి అన్ని విధాలుగా సౌకర్యాలు అందేలా చూడాలని, ఇటువంటి పిల్లలకు సేవ చేయడం అన్నది గొప్ప భాగ్యమన్నారు. అదేవిధంగా పిల్లలకు ఎవరికైనా సరే హక్కులు సరిగా పొందనప్పుడు లేదా ఇతర పథకాలు అందనప్పుడు, తమ న్యాయస్థానమును లేదా మండలం న్యాయ సేవా సంఘాన్ని సంప్రదించిన ఎడల తక్షణమే వారికి రావలసిన సదుపాయాలు అందే విధంగా చూస్తామని, ఏద్కైనా న్యాయ సహాయం కూడా ఉచితంగా అందిస్తామని అమె తెలిపారు. న్యాయమూర్తి భవిత కేంద్రానికి ఏద్కైనా అవసరమైన అవసరం పిల్లలకు అవసరమైన వస్తువులు కొనవాల్సిందిగా యని వారికి కొంత నగదును కూడా న్యాయవాదుల సహకారంతో అందించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు లేఖినేని శ్రీనివాసులు, న్యాయవాద సంఘ కార్యదర్శి తిరుమల రావు, సీనియర్ న్యాయవాదులు పల్లి వాసుదేవరావు, వెలమల అప్పలనాయుడు, మండల విద్యాశాఖ అధికారి ఎల్వి ప్రతాప్, ఫిజియోథెరపీ డాక్టర్ జి. కిరణ్ కుమార్, ఎలిమెంటరీ స్కూలు హెడ్మాస్టర్ వై. దుర్గారావు, రిసోర్స్ పెర్సన్ ఏ. దేవమణి తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు

నిమ్మాడ వాసులకు ఆహ్వానం

కోటబొమ్మాళి, ఆగస్టు 12, మేజర్‌న్యూస్: ఆగస్టు 15న దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఎర్రకోటలో జరగబోయే 78వ స్వాతంత్ర దినోత్సం వేడుకలకు ప్రత్యేక ఆహ్వానితులుగా కోటబొమ్మాళి మండలం నిమ్మాడ గ్రామానికి చెందిన దోమ మోహనరావు, పుణ్యవతి దంప తులు పీఎం కిసాన్ పథకం క్రింద ఎంపిక కాబడ్డారు.ఇటువంటి అరుద్కైన అవకాశం సాధారణ రైతు కుటుంబానికి చెందిన దోమ మోహనరావు దంపతులకు దక్కడంప